DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
ANDHRA PRADESH, HYDERABAD
OLD PAPER RECORDS
FILE COPY

102376

స్థాపితము 1926 డిసెంబర్ నెం. ఎ- 98

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 సంచిక 88 | హైదరాబాద్ 5-4-1963 శుక్రవారము | 4 పేజీలు 7 నయాపైసలు

ఎగుమతివ్యాపారాన్ని అభివృద్ధిపరచేందుకుబిల్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

భారత ఎగుమతి వ్యాపారాన్ని సరైన ప్రణాళికతో అభివృద్ధి పరచేందుకు నేడు లోకసభలో అంతర్జాతీయ వాణిజ్యమంత్రి హనుమాయిషా ఒక బిల్లును ప్రతిపాదించారు. ఎగుమతిచేసే వస్తువుల నాణ్యత సరిగా ఉండేలా తనఖీ చేయడానికి ఈబిల్లు ద్వారా ఒక వ్యవస్థ ఏర్పరచ జరుగుతుంది.

పరిహేనుగురు సభ్యులు ఒక చైర్మన్‌గల ఎగుమతి తనఖీ కౌన్సిల్ ప్రభుత్వానికి నాణ్యతను కంట్రోల్ చేయడము ఎగుమతి కార్యక్రమాన్ని రూపొందించడములాంటి అంశాలలో సలహా ఇస్తుంది.

మంత్రులపై అవినీతి ఆరోపణలు

లోకసభలో ప్రధాని నెహ్రూ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

మెస్సర్స్ సిరాజుద్దీన్ అండ్ కంపెనీ కొందరు మంత్రులకు కొంత డబ్బు ఇచ్చినదని చేయబడిన ఆరోపణల దర్యాప్తు చేయమని కాము ఆటార్నీ జనరల్‌ను కోరలేదని లేక ఏ ఒక మంత్రి కేసును ఆటార్నీ జనరల్‌కు నివేదించలేదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో తెలిపారు.

పోలీసులు స్వాధీనపరచుకున్న ఈ సంస్థ యొక్క పత్రాలను ఆకారట్లను చూడమని వానిపై ఏమిచేయాలో సలహా ఇవ్వమని మాత్రమే ఆటార్నీ జనరల్‌ను అడగాలని ప్రధాని అన్నారు.

ప్రధాని నెహ్రూ గత నెల 31 వ తేదిన న్యూఢిల్లీలోని విజ్ఞాన భవనములో ప్రధాన గ్రంథాలయి భాషలలోని ఉత్తమ గ్రంథాలకు సాహిత్య అకాడమీ అవార్డులనందుకున్నారు. "విశ్వబాధ మధ్యాపకులు" అన్న తమ గ్రంథానికి కవిసామ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు అవార్డును అందుకుంటున్న దృశ్యం.

మనకు 15 లక్షల సైన్యం అవసరం

దేశరక్షణకు విదేశ సహాయం స్వీకరించాలని జనరల్ కె. యం. కరియప్ప

హైదరాబాద్, ఏప్రిల్ 4

చైనా వ్యవహారంలో మరికొన్నిసార్లు నమ్మిచూద్దాములే అనే మాట ఏ మాత్రము లేకుండా ఏ సమయములో చైనావారే ఛాలెంజిని ఎదుర్కొడానికి దేశము సంసిద్ధముగా ఉండాలని ప్రధాని శ్రీ నెహ్రూ హెచ్చరించడము సరైనదేనని మాజీ సర్వసేనాని జనరల్ కె. యం. కరియప్ప నేడిక్కడ విలేఖరులతో ముచ్చటిస్తూ చెప్పారు.

చైనాతో ధర్మ యుద్ధానికి తలపడాల్సిందేనని ప్రతి పౌరుడు గుర్తించాలి. ఈ ధర్మయుద్ధము బహుకాలము సాగేదే కూడా అని శ్రీ కరియప్ప అన్నారు.

ఈనాడు భారతసైన్యం, విమానబలం చైనాతో దీటువచ్చేవిధాన- ప్రపంచంలో మూడోస్థానం అక్రమించే విమానబలం చైనాకుంది. భారతబడ్జెటు చెప్పాలంటే 10-1 తమ సైన్యం భారదేశానికి ఉం... విధ్వంసతరహా విమానాలను మేము తయారు చేసుకోగలిగి ఉం... భారత ప్రభుత్వం మనరక్షణదళ అభివృద్ధికి తోడ్పడానికి సర్వ... కృషిచేస్తున్నది. అయితే కొంత... పడుతుంది-అని జనరల్ కరియప్ప అన్నారు-

ఒకవేళ చైనా హఠాత్తుగా దాడి చేస్తే ఎదుర్కొనే శక్తిని ఇప్పుడు భారతదేశం సాధించిందాఅనే సమస్య ఉంది. అందుకై భారతప్రభుత్వం విదేశీసహాయాలన్నీ స్వీకరించి సంసిద్ధమై విజయాన్ని సాధించే మార్గాంతరంఅని జనరల్ కరియప్ప అన్నారు- తక్షణ దాడికి పూనుకుంటే మిత్రదేశాల సేనల సహాయంతో చైనాను తరిమి కొట్టడం అవసరమనుకూడా ఆయన పేర్కొన్నారు. అవసరమైతే పాకిస్థాన్ సహాయాన్నికూడా పొందాల్సిందే, అది ఎలాపొందాలన్నవిషయం ప్రభుత్వాలు నిర్ణయించుకోవాలి. ఇందుకై భారతప్రభుత్వం తటస్థనీతిని వదులుకోవలసిన అవసరం లేదని కూడా కరియప్ప పేర్కొన్నారు.

విశదరణకుద్ధిగా పత్రులూ ప్రభుత్వాన్ని బలపరచాల్సిందిగా జనరల్ కరియప్ప ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపౌరుడూ అనుదినం అధికంగా ఒక గంట దేశరక్షణకృషికై వినియోగించాలని ఆయనకోరారు- అలాప్రతి కార్మికుడూ రోజుకొక్కగంట అదనముగా పనిచేస్తేదేశంలో 2న్నరకోట్ల రూపాయల విలువైన వస్తువులు అదనముగాఉత్పత్తి అవుతాయి. ఈపద్ధతిన శ్రమించి ఇచ్చిపుచ్చుకొనడాలు ఎవరికీ కష్టంగాతోచవు- సరైన పద్ధతులపై ఈ పథకాన్ని కొనసాగించాలని జనరల్ కరియప్ప సూచించారు.

భారతసేనల శక్తిసామర్థ్యాలను జనరల్ కరియప్ప ప్రశంసించారు- రెండు ప్రపంచయుద్ధాల్లో విదేశీపైనికులు పొందిన అపజయాలముందు మనపైనికుల అపజయాలు తక్కువేనని అన్నారు- మనపైనికులు ప్రపంచంలో కల్లా ప్రశంసాపాత్రంగా కృషిచేశారు అని జనరల్ కరియప్ప అన్నారు-

భారత కమ్యూనిస్టులు త్రిపర్ణ పతాకస్వీకారానికు వచ్చి దేశంకోసం పనిచేయాలనికూడా జనరల్ కరియప్ప విజ్ఞప్తిచేశారు-

మహారాష్ట్రకు ప్రత్యామ్నాయ విద్యుచ్ఛక్తి వనరులు

కృష్ణానదీ జలాల పశ్చిమంగా మళ్ళింపు అనమంజసమని శ్రీ ఓ. వి. అలగేశన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కృష్ణా నదీజలాలను పశ్చిమముగా మళ్ళించకుండానే మహారాష్ట్ర తన అవసరాల నిమిత్తం చాలినంత విద్యుచ్ఛక్తి ప్రత్యామ్నాయ వనరులద్వారా ఉత్పాదన చేయడానికి సాధ్యము కాగలదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖలో స్టేట్ మంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ సూచించారు. ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షుల ద్వితీయ సమావేశానికి ఆయన నిన్న ప్రారంభోత్సవము జరిపారు.

ప్రారంభోపన్యాసములో శ్రీ ఓ.వి. అలగేశన్ మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నీటి పారుదల సౌకర్యము దృష్ట్యా కృష్ణా నదీ జలాలను పశ్చిమముగా మళ్ళించడం అనుచితము కాగలదని ప్రభుత్వము అభిప్రాయపడుతున్నదని, ఏమైనప్పటికీ ఇది ఈ సందర్భానికి సంబంధించిన స్థితిగతులన్నింటి దృష్ట్యా నిపుణులు నిష్పాక్షికముగా పరిశీలించవలసిన విషయమని కృష్ణానదీ జలాలను పశ్చిమముగా మళ్ళించడము అనమంజసమే అనుకొంటే మరి మహారాష్ట్రకు విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ప్రత్యామ్నాయ వనరులు లేవా అన్నవిషయములో పరిశీలించవలసి ఉంటుందని అన్నారు.

కాళీనదీజలాలు పశ్చిమముగా ప్రవహించడము అరికట్టడానికి తలపెట్టిన కాళీనదీజల విద్యుచ్ఛక్తి పథకము మూలముగా 7 లక్షల కి.లో వాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదని భావించబడుతోందని ఇక్కడ ఉత్పత్తి కాగలవిద్యుచ్ఛక్తిలో వాటాఇచ్చేందుకు గాను ఈ ప్రాజెక్టు నిర్మాణం విషయములో మైసూరు, మహారాష్ట్రతో సహకరించడానికి ఇష్టపడుతున్నదని ఆయన తెలియచేశారు.

శ్రీ ఓ. వి. అలగేశన్ అంతరరాష్ట్ర సహకారము అవసరాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రప్రదేశ్‌లో ఒకవైపు గోదావరి పరిహద్దుగా ఉన్న సింగరేణి బొగ్గు గనులను పూర్తిగా వినియోగములోకితీసుకొనిరావడము జరిగితే అది ఒక ప్రధానమైన పారిశ్రామిక కేంద్రంగా మారిపోగలదని ఈ ప్రాంతములో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నిమిత్తము ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమిష్టిగా పరైనా ప్రాజెక్టు స్థాపించడానికి అత్యంతరాలేమీ ఉండక్కరలేదనీ ఆయన అన్నారు. అదే విధముగా కాళేశ్వరదిపై మరో ప్రాజెక్టు నిర్మించే విషయములో మధరాసు, మైసూరు ప్రభుత్వాలు పరస్పరము సహకరించుకోవచ్చునని కూడా ఆయన అన్నారు.

ఈ సమావేశానికి హాజరవుతున్న ఇంజనీర్లు అంతరాష్ట్ర సహకారానికి అవసరమైన పామర వ్యక్తిగత వాతావరణము ఏర్పడడానికి కృషి చెయ్యాలని శ్రీ అలగేశన్ కోరారు.

యువరాజ్ కరన్‌సింగ్ నేపాల్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

జమ్మూ-కాశ్మీర్ సదర్ఇ రియాసత్ యువరాజు కరన్‌సింగ్ పతిమడి వెంట ఏప్రిల్ 8వ తేదీనుండి నాలుగు రోజులు కాట్మాండును దర్శిస్తారు- ఏప్రిల్ 11 న వీరిరువురు నేపాల్ యువరాజు వీరేంద్ర ఉపనయనమహోత్సవానికి హాజరవుతారు- కాశ్మీర్ యువరాణి నేపాల్ దేశమునకు చెందినది.

బొంబాయి మేయరు బందూఖ్‌వాలా

బొంబాయి, ఏప్రిల్ 4

బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్‌లోని కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇ- బందూఖ్‌వాలా 1963-64సంవత్సరానికి బొంబాయినగర్ మేయరుగా ఎన్నికయినారు- ఈతనితో పోటీచేసిన పి-ఎస్-పి- అభ్యర్థి ఆర్-కె- బంబులేకర్ ఓడిపోయాడు. కాంగ్రెసుకు 131సభ్యులుగల బొంబాయి కార్పొరేషనులో 72 సంఖ్యాబలం ఉన్నది-

ఎ.ఐ.సి.సి. సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిలు 4

ఏప్రిల్ 8వ తేదీనుండి ఇక్కడ సర్వోదయసమములో రెండు రోజులపాటు జరుగనున్న ఎ. ఐ.సి.సి. సమావేశము "చైనా దాడి పై" అధికారతీర్మానాన్ని వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తుల పెంపొందింపుపై ప్లానింగు మంత్రి నందా విడ్డము చేసిన నివేదికను చర్చిస్తుంది.

ఎ. ఐ. సి. సి. సమావేశానికి ముందుగా రేపు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి సమావేశమవుతున్నది.

మన ప్రణాళికలు సామాన్యుడి జీవితాన్ని మార్చడంలేదు

సామ్యవాదాన్ని గూర్చి మాట్లాడినంతగా పనిజరగడంలేదని ప్రధాని శ్రీనెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

మనదేశంలో సామ్యవాదాన్నిగురించి కొట్లాడడంఎక్కువ అ లక్ష్యానికై కృషిచేయడం తక్కువఅని నేడుప్రధాని శ్రీనెహ్రూ కాంగ్రెసువాదుల సమావేశంలో మందలించి సామ్యవాద దృక్పథము ఏ మాత్రము బలహీనపడినా కాంగ్రెసుసంస్థ దానికి ప్రజలతోగల సంబంధం బలహీనపడుతాయని హెచ్చరించారు.

దేశంలో అనేక పంచవర్ష ప్రణాళికలు అమలుజరుపబడుతున్నాయి- అయితేమాత్రమేముంది? సామాన్య మానవుని జీవితం మారడంలేదు- అనుకున్నంతప్రగతి సాధ్యంకావడం లేదని శ్రీ నెహ్రూ విమర్శించారు-

దేశం ముందుంచుకున్న లక్ష్యాలను స్పష్టముగా అవగాహన చేసుకొని ఎదురయ్యే సమస్యలను సాధారణీకరించకుండా నిర్మాణాత్మక పద్ధతిని పరిష్కరించడానికి పూనుకోవాల్సిందనీ సిద్ధాంతధోరణిమాత్రము ప్రదర్శించి ఊరుకోవలదని ప్రధాని శ్రీ నెహ్రూ కాంగ్రెసువాదుల మద్యోధించారు-

సామ్యవాదచర్యల కాంగ్రెసు పోరంగోష్ఠికి నేడు శ్రీనెహ్రూ పాదంభోత్సవంచేస్తూ పై విమర్శచేశారు-

దేశంలో ప్రగతికృషివల్ల లాభం పొందలేని దరిద్రనారాయణులు కూడా ఉన్నారు- అభివృద్ధి లాభాలన్నీ వాటిని వినియోగించుకోగల సంపత్తిగలవారికే అభిస్తున్నాయి-మన ప్రగతికృషివల్ల ధనికులు మరింత ధనికులవుతున్నారు. పేదబడుగుమాత్రము యథాతథంగానే ఉంటున్నారు-అని శ్రీ నెహ్రూ నిశితముగా విమర్శించారు- సమాజములోని బలహీనతరగతులు ముందుగా అవకాశాలన్నీ వినియోగించుకొనేవిధిలో ఉన్నందున యిది కొంతవరకూ అనివార్యమన్నారు కూడా- కారీరకముగా బలముగలవారు ఎక్కువగా పనిచేయగలరు- బలహీనులతోపాటు బలవంతులన్ని కూడా దిగలాగడము అర్థములేనిపనే అవుతుందని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు-

దేశములో ప్రజలకు రెండు లక్ష్యాలయిన్నాయి. ఒకటి జాతీయవాదం. అది చైనాదురాక్రమణ పందర్భముగా విశాలదృష్టిలో పాదాక్రాంతమైంది. రెండోదిసామ్యవాదలక్ష్యము చాలామందికి సామ్యవాదంఅనేపేరు తెలియకపోయినా స్థూలముగా సమానతా భావ పాధాన్యమనే లక్ష్యము ఒకటిఉంది. కాంగ్రెసుకుస్వాతంత్ర్యాత్పూర్వమునుండి స్థూలముగాఉన్న ఈ సామ్యవాద లక్ష్యము అనంకర స్పష్టరూపముదాల్చిందని శ్రీనెహ్రూపేర్కొన్నారు.

దేశమంతా సోషలిజము కోసము ఆర్రులు చాస్తుంటే కొందరెవరో మోసాలుఅడ్డుతాముపే ఏమీలాభము లేదనిశ్రీనెహ్రూ ప్రకటించారు. కాని కాంగ్రెసు సంస్థ సామ్యవాదాన్ని గూర్చి మాట్లాడినంతగా లక్ష్యాన్ని సాధించడములేదన్న విమర్శ ఒకటి ఉంది. దీనిపట్ల కాంగ్రెసువాదులు చాలా జాగ్రత్తగా ఆత్మపరీక్షచేసుకొని లోటుపాట్లు సవరించుకొనితమిమర్శను దూరముచేసుకోవాలని శ్రీ నెహ్రూ కోరారు.

రష్యాతో భారీ వాణిజ్య ఒప్పందం

ఈనెలలోనే శ్రీ హనుమాయిషా మాస్కో వెళ్ళనున్నట్లు బెనెడిక్టోవ్ వెల్లడి

దుర్గాపూర్, ఏప్రిల్ 4

భారతదేశం - సోవియట్ రష్యాల మధ్య యింతకు ముందు ఎన్నడూ జరుగనంతటి భారీ స్థాయి వాణిజ్య ఒప్పందము యీనెలలో పాధ్యవడన్నట్లు రష్యా రాయబారి బెనెడిక్టోవ్ నిన్న యిక్కడ విలేఖరులకు తెలిపారు.

భారత ప్రభుత్వ అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాలమంత్రి శ్రీ హనుమాయిషాతో యీభారీ వాణిజ్య ఒప్పందం విషయాలు సంప్రదించబడుతున్నట్లు బెనెడిక్టోవ్ అన్నారు. శ్రీ హనుమాయిషా యీ సంప్రదింపుల అనంతరం యీ నెలలోనే రష్యాకు వెళ్ళి ఒప్పందంమీద సంతకాలుపెట్టగలరనికూడా ఆయనసూచించారు-

ఈ కొత్త వాణిజ్యఒప్పందం ప్రకారం భారతదేశంనుండి జనుము, జనపనార వస్తువులు, వస్త్రాలు, ఉన్నివస్తువులు, పాదరక్షలు, తేయాకు మున్నగు అనేక వస్తువుల్ని తెప్పించుకుంటుంది.

గత సంవత్సరం రష్యా-భారతదేశాలమధ్యగల వాణిజ్యం విలువ 650 మిలియన్లు. డి.1968 నాటికి యీ విలువ 2వేల మిలియన్లకు పెరుగగలదని బెనెడిక్టోవ్ చెప్పారు. ఈ యేడాది వెయ్యిమిలియన్‌ల మేరకు వాణిజ్యం జరుగుతుందట.

ఈనెలలో జరుగనున్నఒప్పందంలో భారతదేశంనుండి వాణిజ్య నరుకులు తెప్పించుకొనే దేశాలందు రష్యాఅగ్రస్థానం ని ఆక్రమించగలదని కూడా బెనెడిక్టోవ్ చెప్పాడు.

మూడో పంచవర్ష ప్రణాళికలో భారతదేశంలోని 82 ప్రాజెక్టులకు రష్యా సహాయం ఉంటుందని అనుకున్న సమయంకన్నముందుగానే యీ ప్రాజెక్టులు పూర్తి అగలవని ఆశిస్తున్నానని బెనెడిక్టోవ్ తెలిపాడు- బెనెడిక్టోవ్ శాంతి విశేషన్ కూడా సందర్శించి గతరాత్రి ఢిల్లీ వెళ్లాడు-

గ్రామీణ పారిశ్రామిక పైలట్ ప్రాజెక్టు

నల్లగొండలో రాష్ట్ర ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం

(మా- వి-)

నల్లగొండ, ఏప్రిల్ 4

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి నల్లగొండలో "రూరల్ ఇండస్ట్రియల్ పైలట్ ప్రాజెక్టును ఈనెల 1వ తారీఖుపై ప్రారంభించారు. ఈ సందర్భంలో పురపాలక సంఘ అధ్యక్షులు శ్రీ టి- వెంకటనారాయణ స్వాగతపత్రమును సమర్పించారు- సభాధ్యక్షులు డా- లక్ష్మీనరసయ్య, (లఘుపరిశ్రమలమంత్రి) వర్గసంగిస్తూ ప్రభుత్వం ఎన్నో విధములయిన పారిశ్రామిక పరిజ్ఞానాలను ప్రవేశపెట్టినా వాటిలో సత్ఫలితాలను అనుకున్నంతగా సాధించలేక పోయాం. యీ పరిజ్ఞానాలలోని డబ్బు దుర్వినియోగ మగుచున్నదను అభిప్రాయము దోహదిన దనియు, పల్లె పారిశ్రామికాలలోని విరుద్యోగ సమస్యల తీర్చుటకు పరిజ్ఞానాలను ప్రవేశపెట్టిన ఈ ప్రణాళిక సక్రమంగా నడిపించు బాధ్యత ప్రజలపై ప్రభుత్వోద్యోగులపై కలదని అన్నారు.

ముఖ్యమంత్రి డా- సంజీవ రెడ్డి వర్గసంగిస్తూ మనరాష్ట్రం ఎన్నో పెద్ద ప్రాజెక్టుల కలిగియున్నది. అందుకుగాను గర్వించాలి. అయితే నిరుద్యోగ సమస్యను తీర్చుటకు యిది జాగాసేయుచున్న అధికమయిన ధనవ్యయము అగుచున్నదనియు, పల్లెప్రాంతాలలో వ్యవసాయము తప్పనోపాధిగాగల ప్రజలకు రూరల్ ఇండస్ట్రియల్ ప్రాజెక్టులు నిరుద్యోగ సమస్యను తీర్చివేయగలవని అన్నారు- భారతీయులు వ్యవసాయముపై యెక్కువగా ఆధారపడువారు-పూర్వం వ్యవసాయంపై జీవించిన కుటుంబము యిప్పుడు జీవించలేదు కారణంగా అధికమయిన జనసంఖ్య ఆ భూమిని పదిలి పేరే ప్రదేశమునకు పోవుటకు వారు యిష్టపడరు వారికి తమ స్వంత ఆస్తిపై ప్రేమ యెక్కువ. ఇన్ని కారణాల వలన కక్కువపంటలో ఎక్కువమంది వీదరికముతో జీవించుచున్నారని అన్నారు.

కొన్ని ప్రజాళికలు నిరుద్యోగులకల్పించుకొనునని కాని ఈ రూరల్ ఇండస్ట్రియల్ పైలట్ ప్రాజెక్టులు నిరుద్యోగుల సమీపించునని అని అన్నారు- వ్యవసాయము చేయువారికొన్నిరోజులలో తప్ప ఎల్లప్పుడు పని యుండదు- ఆలాంటివారికి ఈ విధమయిన ప్రణాళికలు వారి ఆర్థిక దుస్థితిని మెరుగుపరచును-అయితే ఈ ప్రాజెక్టు నిర్వహణలో ప్రజలు, ప్రభుత్వాధికారులు పరస్పర సహకారములు అందజేసికొని నిజంగా ఏ ప్రదేశములోనయితే ప్రజలు వీటి అవసరమును పొందవలసి యుందురో వారికి సక్రమంగా అందజేయవలెనని ఆశించినారు- ఈ ప్రాజెక్టుకుగాను ప్రభుత్వం 20 లక్షలు కేటాయించినదనిఅన్నారు.

స్వర్ణకారుల నుద్దేశిస్తూ మాట్లాడుతూ వారు ప్రస్తుత పరిస్థితిలో యీలాంటి చిన్నతరహా పరిశ్రమలలో ప్రవేశించుట ఉచితమని అన్నారు ముఖ్యమంత్రి నల్లగొండ సాధించిన అభివృద్ధిని శ్లాఘిస్తూ నల్లగొండలో కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి సాధించినదని అన్నారు.

జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ టి. యస్. రెడ్డి ఉపన్యసిస్తూ చిన్నతరహా పరిజ్ఞానాలు ప్రజలు పూర్తిగా వినియోగ పరచుకొనవలెనని అన్నారు- నల్లగొండపై ముఖ్యమంత్రి గారు చూపుతున్న ఆదరాభిమానాలకు కృతజ్ఞతలు తెలిపినారు.

డి. సి. సి. ప్రసిడెంటు శ్రీ కె- రామకృష్ణారెడ్డి వర్గసంగింపారు- తరువాత శ్రీ శంకర్ రావు భువనగిరిలో స్థాపించినటువంటి సిమెంటు ఫ్యాక్టరీ వాడపల్లిలో గూడ ఒకటి స్థాపించిన జాగాయుందువని సూచించినారు.

జిల్లాకలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ వర్గసంగిస్తూ నల్లగొండ జిల్లా సాధించిన ప్రగతిని సంక్షిప్తంగా పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా

(చివర చీటీ చూడుడు)

ఇండియాకు చైనా ఆక్షేపణ

పెకింగ్, ఏప్రిల్ 4

మార్చి 10 వ తేదిన ముగ్గురు భారత సైనికులు సిక్కియాంగులోని చైనా సరిహద్దులోకి ఇష్టపడు దాతతదేశం సాధించిందాఅనే సమస్య ఉంది. అందుకై భారతప్రభుత్వం విదేశీసహాయాలన్నీ స్వీకరించి సంసిద్ధమై విజయాన్ని సాధించే మార్గాంతరంఅని జనరల్ కరియప్ప అన్నారు- తక్షణ దాడికి పూనుకుంటే మిత్రదేశాల సేనల సహాయంతో చైనాను తరిమి కొట్టడం అవసరమనికూడా ఆయన పేర్కొన్నారు. అవసరమైతే పాకిస్థాన్ సహాయాన్నికూడా పొందాల్సిందే, అది ఎలాపొందాలన్నవిషయం ప్రభుత్వాలు నిర్ణయించుకోవాలి. ఇందుకై భారతప్రభుత్వం తటస్థనీతిని వదులుకోవలసిన అవసరం లేదని కూడా కరియప్ప పేర్కొన్నారు.

విశదరణకుద్ధిగా పత్రులూ ప్రభుత్వాన్ని బలపరచాల్సిందిగా జనరల్ కరియప్ప ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపౌరుడూ అనుదినం అధికంగా ఒక గంట దేశరక్షణకృషికై వినియోగించాలని ఆయనకోరారు- అలాప్రతి కార్మికుడూ రోజుకొక్కగంట అదనముగా పనిచేస్తేదేశంలో 2న్నరకోట్ల రూపాయల విలువైన వస్తువు అదనముగాఉత్పత్తి అవుతాయి. ఈపద్ధతిన శ్రమించి ఇచ్చిపుచ్చుకొనడాలు ఎవరికీ కష్టంగాతోచవు- సరైన పద్ధతులపై ఈ పథకాన్ని కొనసాగించాలని జనరల్ కరియప్ప సూచించారు.

భారతసేనల శక్తిసామర్థ్యాలను జనరల్ కరియప్ప ప్రశంసించారు- రెండు ప్రపంచయుద్ధాల్లో విదేశీపైనికులు పొందిన అపజయాలముందు మనపైనికుల అపజయాలు తక్కువేనని అన్నారు- మనపైనికులు ప్రపంచంలో కల్లా ప్రశంసాపాత్రంగా కృషిచేశారు అని జనరల్ కరియప్ప అన్నారు-

భారత కమ్యూనిస్టులు త్రిపర్ణ పతాకస్వీకారానికు వచ్చి దేశంకోసం పనిచేయాలనికూడా జనరల్ కరియప్ప విజ్ఞప్తిచేశారు-

ఆకాశవాణినుంచి దేశభక్తి గీతాలు

ప్రసారానికి 627 గీతాలు నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

దేశంలో వివిధ సుప్రసిద్ధకవులు, రచయితలు రచించిన 1210 దేశభక్తి గీతాలను రాగాలతో పాటు వివిధ ఆకాశవాణికేంద్రాలు సేకరించాయి. వీటిని పరిశీలించేందుకు ఏర్పడిన ఒక సంఘం సిఫార్సులపై వీటిలో 627 దేశభక్తి గీతాలను వివిధ కేంద్రాలకు అందజేసే నిమిత్తం ఆమోదించడం కూడా జరిగింది.

ఈ విషయాలు యిటీవల లోకసభలో శ్రీమతి విజయవాడేవి, శ్రీ వి. ఆర్- శక్తివర్తి శ్రీ ప్రకాశ్ వీర్ శాస్త్రి అడిగిన ఒకప్రశ్నకు లిఖితంగా సమాధానం ఇస్తూ రేడియో. సమాచారశాఖ మంత్రి డా- బి జత్తా గోపాలరెడ్డి తెలియచేశారు.

దేశంలో ఉన్న మొత్తం బంగారంవిలువ 4 వేలకోట్లు

రిజర్వు బ్యాంకు బులిటెన్‌లో వెల్లడించబడిన అంశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

బంగారంకంట్రోలు నిబంధనలప్రకారం ఫిబ్రవరి నెలాఖరువరకూ ప్రకటించబడిన బంగారపునిల్వలు మొత్తం మీద 428 51 టన్నులగాములని, వాటి ఖరీదు 22.85 కోట్లు అని లోకసభలో నేడు ఆర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ వి. ఆర్. భగత్ తెలియచేశారు.

అనుబంధప్రశ్నలకు జవాబిస్తూ శ్రీ భగత్ దేశంలో లభించగలబంగారము విషయమై రిజర్వుబ్యాంకుయేమీఅంచనాలు చేయలేదనీ రిజర్వుబ్యాంకుబులిటెన్‌లో వెల్లడిన ఒక వ్యాసం ప్రకారం దేశంలో బంగారం విలువ 3 వేల నుండి 4 వేల కోట్ల వరకూ ఉండగలదని తెలుస్తున్నదనీ అది అంతవామాత్రం కాదనీ దీనిహ మాత్రమేనని అన్నారు.

శ్రీ కైన్ ప్రశ్నకు జవాబిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి దేశంలో అక్రమముగా విలువఉంచబడిన బంగారం నిల్వలను పట్టుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయనీ కొన్ని ఆస్తులు కూడా జరిగాయనీ అన్నారు.

బంగారంబ్లాక్ మార్కెటుధరతగ్గిన మాట నిజమేనా అని శ్రీ వెంకటసుబ్బయ్య ప్రశ్నించగా శ్రీ భగత్ బ్లాక్ మార్కెట్ ధర తనకు తెలియదనీ, బంగారం ధర మాత్రము తగ్గిందనీ తెలిపారు.

వెయ్యిగ్రాముల బంగారం పట్టుబడి

హైదరాబాద్, ఏప్రిల్ 4

ఈనెల మొదటి తేదీన సెంట్రల్ ఎక్సైజుశాఖ అధికారులు హుసేనీ ఆలంలోని ఒక గోదాముపై దాడి చేసి రు. 8 వేల విలువగల ఆహార్ కర్పూరాన్ని స్వాధీనం చేసుకున్నారు. మార్చి 31వ తేదీన మరో దాడిలో తయారు చేయబడుతున్న రు. 10వేల విలువగల 22 వన్నెబంగారు నగలను బంగారాన్ని వెయ్యిగ్రాములు స్వాధీనము చేసుకున్నారు.

జగిత్యాల - బద్వేల్ నియోజక వర్గాలలో పోలింగ్

హైదరాబాద్, ఏప్రిల్ 4

జగిత్యాల - బద్వేల్ నియోజక వర్గాల మండి శాసనసభకు జరిగే ఉప ఎన్నికలలో పోలింగ్ ఏప్రిల్ 21 వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగుతుంది.

రష్యాకు 70 టన్నుల నల్లమందు

భారతదేశం నుండి ఎగుమతి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

రు.4.7మిలియనుల ఖరీదు చేసే 70 టన్నుల నల్లమందును స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ రష్యాకు ఎగుమతిచేయడానికి ఒప్పందము చేసుకున్నది- ఈ మొత్తములో 20 టన్నులు వెంటనే పంపాలని రష్యాకోరగా గాజీపూర్ నుండి విమానము ద్వారా ఈ ఇరువదిటన్నుల నల్లమందు పంపబడింది.

లడక్ వీరునికి వెండితో తులాభారం

పాట్నా, ఏప్రిల్ 4

లడక్ వీరుడు తులసీరామ్ భాపాకు ఈనెల 18వ తేదీన రజత తులాభారం జరుగుతుంది. మధ్యప్రదేశ్ గవర్నరు హెచ్.వి.పటాస్కర్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు- సైనిక అధికారులు భాపాకు రజతతులాభారానికి హాజరయ్యేందుకు అనుమతించారు.

కైరోకు డాక్టర్ జాకీర్ హుసేన్ రాక

కైరో, ఏప్రిల్ 4

ఈరోజు కైరోలో వారం రోజుల పర్యటన నిమిత్తం భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ ఇక్కడికి వచ్చారు. వీరికి విమానాశ్రయంలో అధ్యక్షుడు నాసర్ పబ్లిక్ ఉపాధ్యక్షులు అబ్దుల్ హాకీమ్ అమర్ స్వాగతం చెప్పారు.

నాణ్యమైన
డ్రై-క్లీనింగ్, డయింగ్, లేక డార్నింగ్‌లకు
ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్‌కు పంపండి

దేశ సంపదలో అందరికి సమాన వాటా

లభించే కాల మాసన్నమైనదని

మాజీ రక్షణ మంత్రి వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 4

ఆర్థికస్థోమత సాధించాలన్న దృష్టి ప్రజలలో వున్నంతవరకు దేశము అభివృద్ధి చెందజాలదన్న అభిప్రాయాన్ని మాజీ రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్న యిక్కడ వ్యక్తం చేశారు. దేశంలోని సంపద సమానముగా పంపిణీ అయ్యేకాలం దగ్గర పడిందని రెండేండ్ల తర్వాత మరి కొన్నేండ్లకో అది సంభవము కాగల దని ఆయన అన్నారు. నిన్న సాయం త్రము జరిగిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అడ్వొకేట్ల సంఘసభలో మాజీ రక్షణ మంత్రి శ్రీ మీనన్ ప్రసంగిస్తూ జాతీయ తత్వాన్ని గురించి ప్రస్తావించి రాజకీయశక్తి (స్థితుత) ప్రజలు అందరికి సమానముగా పంపకము చేయడమే అన్నారు. బలవత్తరమైన దేశముగా రూపొందకపోతే భారత దేశము నుక్క జాలదన్నారాయన.

మాజీరక్షణమంత్రి శ్రీ వి.కె.కృష్ణ మీనన్ పదవీవిరమణచేసి న్యాయవాద వృత్తిలో ప్రవేశించిన తర్వాత ప్రస్తుతము ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఒక యెన్నికల వివాదపు అప్పీలుకు న్యాయవాదిగా హాజరవుతున్నారు. కాకినాడ నియోజక వర్గము నుంచి అసెంబ్లీకి యెన్నికైన కాంగ్రెసు పక్ష సభ్యులు శ్రీ దంటు కాపుకార్రావు యెన్నిక చెల్లదేరదని ఎన్నికల ట్రిబ్యునల్ యిటీవలయిచ్చినతీర్పుపై హైకోర్టులో దాఖలైన అప్పీలు దావా శ్రీ మీనన్ అప్పీలుదారు తరపున కోర్టులో హాజరవుతున్నారు. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. తంజారెడ్డి, న్యా. గోపాలకృష్ణన్ వాయిదాలతో యేర్పాటైన హైకోర్టు రివిజన్ బెంచి యీఅప్పీలు విచారిస్తున్నది.

నిన్న సాయంత్రం జరిగిన హైకోర్టు అడ్వొకేట్ల సభలో శ్రీ కృష్ణమీనన్ మాట్లాడుతూ చైనా భారత దేశాల పరిహద్దు సమస్యలను ప్రస్తావించి ఈ రెండు దేశాల మధ్య గల పరిహద్దులు చరిత్ర భూగోళము, ఒప్పందాలు చేపువర్షిభజించి అర్థాయన్నారు. పరిహద్దు సమస్యను పరిష్కరించేందుకు భారత దేశపరి శాంతియుతంగా పాగే సంప్రదింపుల పద్ధతిని అవలంబించిందని అయితే యీ దేశంపై చైనా దురుదురాక్రమణ చర్యలకు పూనుకోవటం వల్ల యుద్ధమని వార్యమైనదని. యుద్ధంలో భారత దేశం కొన్ని పరాజయాలకు గురికావలసివచ్చిందని ఆయన చెప్పారు. గత 35 యేండ్లుగా చైనా పోరాటం సాగిస్తున్న విప్లవాన్ని చైనీయులు యుద్ధముచేయుటకు అలవాటు పడ్డ వారన్న సంగతి మరువరాదన్నారు. హైకోర్టు అడ్వకేట్ల సంఘ అధ్యక్షులు శ్రీ వి-వి. సుబ్రహ్మణ్యం నిన్నటి సభకుఅధ్యక్షత వహించారు. శ్రీ వి- సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు-

ఎన్నికల వివాదపు అప్పీలులో వాదించుటకు శ్రీ మీనన్ హైకోర్టుకు వచ్చిన సమయంలో కోర్టు ఆవరణలో పాయుధ పోలీసు బందోబస్తు యేర్పాటు చేయబడినది. ఆయనకు చూడాలన్నకుతూహలంతో కోర్టు పరిసరాలలో వేలాది ప్రజలు గుమికూడారు-

---

ముకరంజాహీ రోడ్డులో

నిపి. డబ్ల్యు.డి స్థలాలు ఇండ్లు

హౌసింగ్ బోర్డుకు స్వాధీనం

హైదరాబాదు, ఏప్రిల్ 4

రాష్ట్ర రాజధాని నగరమైన హైదరాబాదుకు సుందర నగరంగా రూపొందించుటకు నిర్దేశించ బడ్డ బహు అంతస్తులగల పెద్ద భవనాల నిర్మాణానికి సంబంధించిన దళలారి కార్యక్రమం ఇటీవలు జరుపుటకు వీలుగా ముకరంజాహీ రోడ్డు కిరు ప్రక్కల వున్నాళాళి స్థలాలను, భవనాలను పబ్లిక్ వర్క్సుశాఖ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థకు యీనెల 1వ స్వాధీనం చేసింది.

ఈ ప్రాంతంలో పి.డబ్ల్యు.డి. శాఖ చే నిర్మించబడ్డ 180 యిండ్లను ప్రస్తుతం అక్రమించు కొనివస్తున్న పెక్కు కుటుంబాలకు యిండ్లను ఖాళీ చేయవలసిందని ఆదేశిస్తూ నోటీసులు జారీచేయబడ్డట్టు తెలుస్తున్నది. హౌసింగ్ బోర్డు ఒకటి రెండేండ్ల లోపల మెయిన్ రోడ్డుకు 2ప్రక్కల బహుఅంతస్తుల భవనాలను నిర్మించే సంకల్పంతోవున్నది. భవనాలలోని కిందిభాగంలో కొట్లు వుంచేందుకువీలుగా వుంచబడుతుందని హౌసింగ్ బోర్డు అధికార ప్రతినిధివల్ల తెలుస్తున్నది.

లోకశృతి సం॥ చైత్ర శు॥ ద్వాదశి రా 12-8 ముఖ రా 6-57 ఉ శే వ 7-58 వరకు రా వ 9-45 నుంచి 6.31 వరకు (శాలివాహన శకము: 15-1-1885) 5-4-1938 శుక్రవారము

"విను కామముం గోధ
ము భయమును నిద్ర
యు విశ్వసనము భూ
వర దేహంబునం గల
దోషము లీ యైదును
బాపెడి తె అం గు
నెప్పుడుం దెలియంగన్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

5 ఏప్రిల్ 1938

శుక్ర వారము

ఆర్. టి. సి.

—(o)—

రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ అధికారులు తమ సర్వీసులను అధికాధిక సమర్థవంతముగా మార్చడానికి తీసుకుంటున్న చర్యల్ని హృదయపూర్వకముగా ఆహ్వానిస్తూ—ఈసందర్భముగానే ప్రజలకు ఆర్.టి.సి. వలన యేర్పడుతున్న కష్టనిష్ఠురాలను ఒకసారి పేర్కొనవడానికి అవకాశం తీసుకుంటున్నాం.

ఉన్నలోపాలేమిటో స్వయముగా తెలిసి కూడా వాటిని నిరోధించజాలకపోతున్న అనేక యంత్రాంగాలలో ఆర్.టి.సి. ఒకటి. బస్సులు వేళకు నడువవని ఆర్.టి.సి. అధికారులకు తెలుసు; సిబ్బంది తలబిరుసుగా ప్రవర్తిస్తున్నారనీ తెలుసు; అవినీతి విరాఘాటముగా, బాహాటముగా సాగిపోతున్నదనీ తెలుసు; బస్సులు కొరతగా ఉన్నవని తెలుసు. తెలిసితెలిసీ విమర్శలకు అతీతంకాలేని విస్తృతయంత్రాంగమై పోయింది ఆర్.టి.సి.

బస్సులు వేళకు నడవవు. కొన్ని బస్సులైతే నడుస్తుండగా 'సర్కసు మోటారు' వలె ఏ భాగాని కాభాగం ఊడి దొర్లిపోతుందేమో ననిపిస్తుంది. బస్సు లీవిధంగా తయారు కావడానికి కొంతవరకూ రోడ్ల పరిస్థితి, ఇంకొంత మెకానికల్ విభాగం స్థితిగతులు, మరికొంత పరకూడ్రయివర్లు "లారీ చోదక మవస్తత్వం" కారణాలనుకోవచ్చు. బస్సుల విషయములో నిజంగా అంటనగరాల్లోని ప్రయాణీకులు చాలా అదృష్టవంతులు. జిల్లా రూట్లమీద నడిచేబస్సుల్ని గురించి వాటి రాకపోకల్ని గురించి వాటిని నడిపే సిబ్బంది వైఖరులను గురించి మా కార్యాలయానికి అనుదినం ఇబ్బందుల జాబితాలతో లేఖలు వస్తూనే ఉంటాయి. జిల్లా రూట్లలో బస్సుల్ని నిర్వహించే సిబ్బంది నిర్లక్ష్య వైఖరులకు తరుచు పత్రికలు కూడా గురిఅవుతూ ఉంటాయంటే, ఇక సాధారణ ప్రయాణీకుల మాట వేరే చెప్పవలెనా? బస్సులు ఒకొక్కప్పుడు ప్రయాణీకుల కోసం నడువవు. వాటిని నడిపే సిబ్బంది 'అవసరాల' దృష్ట్యా నడుస్తాయి. ప్రయాణీకులు స్టేజీలో ఉన్నా పరే కండక్టరుకూ, డ్రైవరుకూ ఇష్టం లేకపోతే ఆపకపోయినా దిక్కులేదు. ఎక్స్‌ప్రెస్ కన్న వేగంతో ప్రయాణీకుల్ని హడావుడి చేసి బస్సునడిపించి తీసుకువచ్చి "బిఫోర్ టైం" కాబట్టి నగరం వెలువల శివార్లలో ఆ బస్సుని నిలబెట్టి ఉంచే సంఘటనల్ని ఎందరో ప్రయాణీకులు చెప్పగా విన్నాము. ఇక ప్రయాణీకుల పట్ల సిబ్బంది అమర్యాదకర వైఖరిని సంపాదకీయ రూపముగా ప్రస్తావించడంకన్న నిజంగా ఆర్.టి.సి. అభివృద్ధిని కోరే అధికారులేఉన్నట్లయితే తామెవరో తెలుపకుండా బస్సులలో ప్రయాణాలుచేసి పరిశీలించడం మంచిది. అలాచేస్తే బస్సులలో నిరాఘాటంగా, బాహాటంగా జరిగే అవినీతి, డిపోల్లో క్యాష్‌అప్పు జెప్పేప్పుడుంటే వాటాల పరిస్థితి స్వయంగా అధికారులకే అవగతమౌతుంది. ఇవన్నీ తెలిసి కూడా నిరోధించజాలనప్పుడు చేయగలిగిన దేముంది? అయినప్పటికీ ఆర్.టి.సి. లాభసాటి సంస్థగా నడుస్తుండడం హర్షదాయకం.

బస్సు ప్రయాణీకులకు ఏ యిబ్బంది ఎదురైనా బస్సులు కొరతగా ఉన్నాయని సరిపెట్టుకోడం జరుగుతున్నది. బస్సుల కొరత సాకు ఎన్నాళ్ళు? అసెంబ్లీలో మంత్రులు సమాధానాలి చ్చేప్పుడు, అప్పుడప్పుడు ఆర్.టి.సి. అధికారులు పత్రికా సమావేశాలలో చెల్లడించేప్పుడు రానున్న కొత్తబస్సులవివరాలు తెలియాల్సిందేతప్ప ఎన్నాళ్లకూ ఆ కొత్తబస్సులు ప్రయాణీకుల అనుభవానికి వచ్చినట్లు ఫలితాల్నిబట్టి తెలుసుకోలేకుండా ఉన్నాము. ఈమధ్య మాత్రం నగరరూట్లలో ప్రవేశపెట్టిన ఒక రియర్ ఇంజన్ డబుల్ డెకర్, ఆర్టిక్యులేటెడ్ సెమీ ట్రెయిలర్ డబుల్ డెకర్ లు పైసిద్ధాంతానికి అపవాదం వంటివి. అప్పుడప్పుడు నగరంలో వర్క్‌షాపుల నుండి తయారై వస్తున్నవో, బాడీ బిల్డింగ్‌కు పోతున్నవో కొన్ని కొత్తబస్సుల 'ఊరేగింపు' కనిపిస్తూ ఉంటుంది. కొన్నాళ్ళకైనా ఆ బస్సులు రూట్లమీదకు వచ్చిఉంటాయి. అయినా రద్దీ తగ్గడంలేదు. అంటే బస్సులు అప్పటికీ చాలడంలేదన్నమాట. తక్షణ సమస్య బస్సుల కొరత. సింగిల్ డెకర్లో, డబుల్ డెకర్లో ఏవో— సమస్యా పరిష్కారం ముందు ముఖ్యం. తరువాత తీరుబడిగా తీరుతీరుల డబుల్ డెకర్లు, ట్రెయిలర్లు మున్నగు టెక్నికల్ ప్రయోగాలు చేసుకోవచ్చు.

ఈమధ్య నగరంలో సెమి ట్రైలర్ డబుల్ డెకర్‌ను ప్రవేశపెడుతూ ఆర్.టి.సి. అధ్యక్షుడు శ్రీ ఆర్.టి. కటారి ఆ బస్సును పూర్తిగా దేశీయపరికరాలతోనే నిర్మించినట్లు చెప్పారు. పైగా ఇప్పుడు నడుస్తున్న డబుల్ డెకర్లకన్న 14వేలు ఖరీదు తక్కువన్నారు. ఇదికొంతసంతోషాన్ని కలిగిస్తున్నది. విదేశీ ద్రవ్యంలో పాల్ని సాకుగా చూపించకుండా దేశీయ శక్తి సామర్థ్యాలను వినియోగించుకొని దేశీయ నిర్మాణాలను చేపట్టి ఇతోధికముగా బస్సుల్ని రూట్లమీద ప్రవేశపెట్టడానికి ఇక ఆర్.టి.సి.కి ఆటంకము ఉండనవసరము లేదనుకుంటాము. బస్సులనిర్వహణలో మెకానికల్ విభాగం వారి పనియేమీ సంతృప్తికరముగాలేదని మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి గారు మందలించి ఉన్నారు. తగినన్ని స్పేరుపార్టుల్ని నిలువలో ఉంచుకోడానికి అనువైన శిక్షణ సిబ్బందికియివ్వడానికి ఆర్.టి.సి. వారు యిప్పుడు పూనుకుంటున్నారనే తెలుస్తున్నది. ఈ కృషి విరవధికంగా సాగి ఆర్.టి.సి. బస్సుల నిర్వహణపై విమర్శలు తగ్గుతాయనే ఆశిస్తున్నాం.

నగరంలో అక్కడక్కడ నాలుగుచోట్ల బస్సుల ఆలస్యాలను నిరోధించడానికి "పంక్చుయాలిటీ బూత్"లు ఆర్.టి.సి. వారు ఏర్పాటు చేస్తున్నారు. బాగానే ఉన్నది. తగిన న్ని బస్సులు, ఆ బస్సులకు అవసరమైన స్పేరుపార్టులు, మెకానికల్ సంపత్తి ఉంటేకదా యీ "బూత్"ల ప్రయోజనం? ఆ మధ్య నగర పోలీసుశాఖ వారు దాదాపు 32 వేలు వ్యయపరచి ఆటోమాటిక్ ట్రాఫిక్ సిగ్నల్స్ పెట్టిచూసి చప్పగా దిగజారారు ఈ ఆర్.టి.సి. "బూత్"లు కొన్నాళ్ళకు ఆ స్థాయికి దిగకుండా బస్సులఆలస్యాల్ని నిరోధించ గలిగితే ఆర్.టి.సి. సామర్థ్యాన్ని మెచ్చుకోడం కన్న ప్రయాణీకులు తమఅదృష్టాన్నే ఎక్కువగా అభినందించుకోవలసి వస్తుంది.

పాదచారులూ! సైకిలిస్టులూ!!

(నగర పోలీసుశాఖవారు ప్రథమ భద్రతా సప్తాహాన్ని ఏప్రిల్ 1 నుండి 7 వరకూ నిర్వహిస్తున్నారు- యీ సందర్భంగా పాదచారులకు, సైకిలిస్టులకూ కొన్ని జాగ్రత్తసూచనలు ఈ వ్యాసంలో ఇవ్వబడ్డాయి-పరి॥)

రోడ్డుపైన కొంతమంది కాలినడకన పోయేవారినిచూస్తే వారికి తమభద్రతపై నా, ఇతరుల భద్రతపై నా ఏమైనా శ్రద్ధవుందాఅని అని అనిపిస్తుంది. బ్రాంగులను ఉపయోగించుకోవాలనే విషయం వారికి తట్టదు. రాకపోకల రద్దీ ఎక్కువగా వున్నప్పుడు నిర్భయముగా అతిక్రమిస్తారు. దాటిపోవాలనే ప్రయత్నించడం ఒక ఘనకార్యముగా భావిస్తారు.

వాయఎప్పుడూ రోడ్లపై నడుస్తారే కాని ఫేవ్‌మెంటును వుపయోగించరు ప్రక్కనుంచి ఇండ్లు ఏవైనా వస్తున్నాయా లేదా అని చూడకుండానే అకస్మాత్తుగా రోడ్లు దాటడం ప్రయత్నిస్తారు. నడవకుండావున్న ఇండ్లే వారి దృష్టిని అపరిమితంగా ఆకర్షిస్తాయి. వాళ్ళు ఎప్పుడూ ట్రాఫికుని వెనుక నుంచి తోసుకుని ముందుకుపోతారు.

ఒకవేళ ఫేవ్‌మెంటు తేడ్లయితే వాళ్ళు రోడ్డుకు ఎడమవైపునుంచి మాత్రమే పోవాలనేచూస్తారు. ఇలాంటి చోట్లలో ట్రాఫికునుదాటి ముందుకు పోతున్నవాటిని వాళ్ళు చూడలేరు.

గాయపడేది తామేకదా అనేవిషయము తెలిసినా అంతగావట్టించుకోరు

ఇవన్నీ మీరు చేయరుగదా.

లేక చేస్తూవుంటారా?

ఇతరులను తప్పుపట్టడంవల్ల లాభం లేదు. మన పద్ధతులని సవరించుకొని ఇతరులకు మార్గదర్శకంగా వుండడం మన విధి.

ఇది మీ బాధ్యత!

ఇప్పుడే పాటించండి!

లేవుఅంటే మరో అవస్యమవుకుంది.

ఢిల్లికి తొమ్మిది పాఠాలు పూటా యని చెబుతారు. మరిమీకు, ఒక పాఠము మాత్రమేవుంది రోడ్డులో నడుస్తున్నప్పుడు ఈ పాఠాన్ని కాపాడుకోండి.

మీరు బరద్లువెళ్ళేదారిలో నడిచేటప్పుడు ఫేవ్‌మెంటుపై నడిచే ప్రాక్టీసు చేయండి. ఈ విషయము మీకు పూర్తిగా అలవాటు అయ్యేంతవరకూ దాన్ని అభ్యాసం చేయండి.

ఫేవ్‌మెంటుపైనర అగిపోకండి!

కుడివైపు చూడండి!

ఎడమవైపు చూడండి!

మళ్లీ కుడివైపు చూడండి!

అడ్డువస్తేతప్ప దాటండి!

జాగ్రత్తగా వుంచుకోండి! అజాగ్రత్తగా మెలిగే ప్రజలవల్ల ప్రమాదాలు సంభవిస్తాయి. అదృష్టంఅంటే కొన్నిప్రమాదాలు తప్పిపోతాయి. జాగ్రత్తగా వుంటే అన్ని ప్రమాదాలు తప్పిపోతాయి.

సైకిలిస్టులు!

ఈ తప్పిదాలు మీరుచేశారా?

కొందరు సైకిలిస్టుల ప్రవర్తన నిజముగా భయం కలిగిస్తుంది. వారు కుడివైపు మళ్లేటప్పుడు సిగ్నల్ చూడకుండా, కనీసం చుట్టూ చూడకుండావచ్చే ట్రాఫికుకడ్డంగా వెళ్ళడము మనం చూస్తుంటాము. ఆ విధముగా మళ్లేటప్పుడు ప్రమాదాలుజరిగే అవకాశాన్ని గూర్చిన ఆలోచనేవారికి ఉండదు.

ఇక ఒకవైపు వెళ్లే రహదారులు (వన్ వే)కల వీధులలో ఎదురుగావెళ్లే సైకిలిస్టులనుకూడా చూస్తుంటాము. వీరు తరుచుగా ఎదురొచ్చే ట్రాఫికులో ఢీకొనడం జరుగుతుంది. ట్రాఫికు సమూహంలో వీరు పంకరటిరికరగా అటు ఇటు వెళ్ళడంకూడా మనం చూస్తుంటాము.

రాత్రులందు లైట్లు లేకుండావెళ్ళే సైకిలిస్టులమగూర్చి చెప్పాల్సిన అవసరమేలేదు.

ప్రత్యేకముగా మోటారుకార్లు హెడ్‌లైట్లతో దూరంనుంచి వస్తున్నప్పుడు ఇటువంటి సైకిలిస్టులను చూడడము ఎంత క్లిష్టమో వారికితెలుసు.

అయితే దీనివల్ల నష్టం కలిగేది సైకిలిస్టులకు మాత్రమే-

వారిలో చాలామంది ట్రాఫిక్కు ఆటంకము కలిగిస్తూ వారికే పాపాయం కలిగేవిధంగా ఒకసైకిలుపై ముగ్గురు, నలుగురు కూర్చునివెళ్ళడం కూడా మనం చూస్తుంటాము.

ఈ పనులు మీరు చేయరుకదూ.

లేక మీరుకూడా చేస్తారా?

యితరులను దృష్టిలో ఉంచుకొని నేర్పుగా సైకిలు నడపడానికి ప్రయత్నించండి-

వేటినుంచో ప్రారంభించండి.

రేపుఅంటే ఆలస్యంకావచ్చు-

జ్ఞప్తిఉంచుకోండి - సైకిలిస్టులకు ప్రమాదాలు సంభవించినప్పుడు చాలవరకు వారికే నష్టం కలుగుతుంది- మంచిసైకిలిస్టు ఎల్లప్పుడూ జాగ్రత్తగానే వుంటాడు-

మీ భద్రతకొరకే ట్రాఫికురూల్సును చేళారు- వాటికి విరుద్ధంగానడిచి మిమ్మలను మీరేవంచన చేసుకోకండి

...—

బందరులో శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుకు సన్మానం

సినీ జర్నలిస్టుల సంఘంచే

(మా విలేఖరి)

బందరు, ఏప్రిల్ 4

తెలుగు సినీ జర్నలిజం రజతోత్సవ సందర్భముగా ఉగాదివాడు బందరులో సినీ జర్నలిజం సంఘంచే శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుకు సన్మానము జరిగింది. ప్రముఖ సినిమా నటులు, దర్శకుడు, నిర్మాత, సంగీత దర్శకుడు అయిన శ్రీ చిత్తూరి, వి, నాగయ్య అధ్యక్షత వహించారు. బందరు మునిసిపల్ కమిషనర్ శ్రీ మీర్జా అన్వర్ బేగ్ సభను ప్రారంభిస్తూ పత్రికా రచన కళలలో ఒక కళయని పత్రికలు దేశచరిత్రను, దేశప్రగతిని తీర్చిదిద్దడానికి ముఖ్యమైన అయుధాలని, మానవ వికాసానికి, ఆధునిక యుగములో సినిమా రంగాన్ని సక్రమమార్గాన పట్టించడానికి సినీ జర్నలిజం, జాగరూకతతో మెలగాలని అట్టిఉత్తమ సేవచేస్తున్న ఇంటూరి వారికి బందరు సినీ జర్నలిస్టులసంఘం సన్మానము చేయడము ముదావహమని అన్నారు.

సన్మానసంఘ కార్యదర్శి శ్రీ విడియాల చంద్రశేఖరరావు స్వాగతము చెబుతూ సినీచరిత్రను, నందేశాలను చదివారు.సభాధ్యక్షులుశ్రీనాగయ్యప్రసంగిస్తూ నాటకరంగంలో డి. వి. సుబ్బారావు, రాజకీయాలలో శ్రీపట్టాభి, ముట్నూరి కృష్ణారావులు సంగీతంలో హరిదాసుభూషణంవంటి వారిని దేశానికి సమర్పించిన బందరులో ఉగాది పండుగరోజున శ్రీ ఇంటూరికి సన్మానము చేయడము సంతోషప్రదమన్నారు. సినిమా రంగములో కళను అవగాహన చేసుకొన్న ప్రముఖుడు. కాసుకోసం కళను బలిచేయని వ్యక్తి శ్రీ ఇంటూరి అని శ్రీ నాగయ్య ప్రశంసించారు.

ఆంధ్ర జాతీయ కళాశాల పాశ్చాత్య శాస్త్రాధ్యక్షులుశ్రీనాగభటులుకుటుంబరావుప్రసంగిస్తూ భారతీయ సంస్కృతి భిన్నం కాని ఏ కళయైన భారతీయ సంస్కృతేనని. ఆధునిక యుగములో సినిమా చాలావరకు నాటక స్థానాన్ని ఆక్రమించిందనీ అన్నారు. సినీ, నటుడు శ్రీ ముదిగొండ లింగమూర్తి మాట్లాడుతూ రాజకీయాలలోవలెనే నాటకాలకి సినీరంగములో కూడా కుల, మత, వర్గతత్వాలు విజృంభించి సక్రమ మార్గాలలో సాగే కళాసేవకు అవకాశం సన్నగిల్ల చేస్తున్నాయని అన్నారు. ఈ విధమైనపరిస్థితులు మంచి ఉన్నతి సాధించడానికి త్యాగి. సాధకుడూ అయిన శ్రీ ఇంటూరి వెంకటేశ్వరరావుకంటి విమర్శకులు. శ్రీ నాగయ్యలాంటి నిర్మాతలు నటుల కృషి అవసరమని అన్నారు.

శ్రీ నాగయ్య శ్రీ ఇంటూరి శ్రీ లింగమూర్తులకు పట్టుశాలువలుబహూకరించబడాయి. ప్రత్యేకంగా శ్రీ ఇంటూరికి సరస్వతి వెండి పీఠమును బహూకరించారు.

వివిధ సంఘాలవారు పూలమాలలు సన్మానపత్రాలు సమర్పించారు.

తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ శ్రీ ఇంటూరి యే రంగములో పనిచేసినా చిత్తశుద్ధి, అధ్యయనశుద్ధి, డొక్కశుద్ధి పుష్కలముగా అమరి వుండాలని అప్పుడే విజయము సాధించగలమనీ అన్నారు.

విడియాలచంద్రశేఖరరావువందన సమర్పణ చేశారు. బందరు జయశ్రీ నటరాజ బృందము భరతనాట్య ప్రదర్శనలిచ్చారు. సభాకార్యక్రమాలకు ముందు శ్రీ నాగయ్య శ్రీ ఇంటూరికి, శ్రీ లింగమూర్తి, చిలకపూడి లోని పాండు రంగస్వామినీ దర్శించారు.

ఇండియాకు 26 లక్షల పౌన్ల అమెరికన్ పొగాకు

ఢిల్లీలో ఒప్పందం మీద సంతకాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ఇండియా, అమెరికా ప్రభుత్వాల మధ్య ఏప్రిల్ 1వ జరిగిన ఒప్పందం పరంగా అమెరికా ఇండియాకు ఒక కోటి 20 లక్షల రూపాయలకిమ్మతూ చేసే పొగాకు అమెరికన్ పి- ఎల్ - 480 చట్టంక్రింద అమ్ముతుంది.

ఈ ఒప్పందం మీద ఇండియా అర్థిక శాఖ కార్యదర్శి ఎల్. కె- ఝా, అమెరికా రాయబారి జాన్ కెనెత్ గాల్‌బెత్ సంతకాలు చేశారు. ఇండియా ఈ సరుకు కిమ్మతును రూపాయలలో చెల్లిస్తుంది. అందులో నుంచి 85 శాతం దేశాన్ని అమెరికా ఇండియాకుతిరిగిఅర్థికాభివృద్ధికార్యాలకుఇస్తుందిఅమెరికాకిఅలవాటుపొన్ల మేలు రకం పొగాకు ఇస్తుంది- ఈ ఆకు ఖరీదైన సిగరెట్ల తయారీలో ఉపయోగిస్తారు.

ఈ ఒప్పందం 1962 నవంబర్ 26వ జరిగిన ఒప్పందానికి అనుబంధ ఒప్పందం. ఆ ఒప్పందం అమెరికా ఇండియాకు పొడుగునున్నింత ప్రత్తి ఇవ్వటానికి ఉద్దేశించ బడింది. ఇండియా అమెరికాల మధ్య జరిగిన ఎనిమిది పి-ఎల్ - 480 ఒప్పందాల మొత్తం 1157 కోట్ల 60 లక్షల రూపాయలు అయింది.

ఈ ప్రకరణంలో 875 కోట్ల 60 లక్షల రూపాయలు గ్రాంట్లు (విరాళాలు)గాను, 555 కోట్ల 80 లక్షల రూపాయలు ఋణాలుగాను అమెరికా ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి అభివృద్ధి పథకాలకు ఇస్తుంది. కాగా, 78 కోట్ల 70 లక్షల రూపాయలు కూలే నిధినించి ప్రయోగపరిశ్రమలకు ఇస్తుంది- మిగతా 144 కోట్ల 70 లక్షల రూపాయలు ఇండియాలో అమెరికా ప్రభుత్వం తన ఖర్చులకు వినియోగించుకొంటుంది- ఈ ఎనిమిది ఒప్పందాల పరంగా అమ్మే సరుకులివి: 270 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమ, 7,32,000 టన్నుల కార్న్, సోర్గం; 14 లక్షల టన్నుల బియ్యం, 18 లక్షల అమెరికన్ బేళ్ళ (బేలు 400 పౌన్లు) ప్రత్తి 6,400 టన్నుల పొగాకు, 20,900 టన్నుల కొవ్వులేని పాలపిండి, 8000 టన్నుల సోయాబీన్ మాంసె, 18,000 టన్నుల పాలపొడి, కొద్ది మొత్తాలు చిక్ (వెన్న) నిల్వచేసిన వండ్లు, సముద్ర ఆహారంగా ఉపయోగపడే పాల పిండి-

+—....

బర్మాలో చైనా అధ్యక్షుని పర్యటన

రంగూన్, ఏప్రిల్ 4

చైనారిపబ్లిక్ అధ్యక్షుడు లీషాన్ చీ బర్మాలో మహోజ్జ్వల పర్యటన జరిపించనున్నట్లు బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నివిన్ నేడుప్రకటించాడు. అతనిపెంట భార్య, విదేశాంగమంత్రిమాదామ్ చెన్ యీకూడా వస్తారట.

తేదీలింకా నిర్ణయం కాలేదు.

ఆంధ్రా సర్కిల్ టెలిఫోన్ ఆకౌంట్సు ఆఫీస్ సిబ్బంది సంఘం

నూతన కార్యవర్గం

హైదరాబాద్, ఏప్రిల్ 4

ఆంధ్రాసర్కిల్ టెలిఫోనురిలేషన్స్ అకౌంట్సు ఆఫీసు సిబ్బంది సంఘ వార్షిక సర్వసభ శ్రీఎస్.వై.సుందర మూర్తి అధ్యక్షతన నిన్న జరిగింది. సంఘ నూతన కార్యవర్గానికి యీ దిగువవారు యెన్నికైనారు. అధ్యక్షులుపోధ్యక్షులు శ్రీయుతులు ఎస్. సత్యనారాయణరెడ్డి, వి- అమ్మిరెడ్డి, ప్రధాన సంయుక్త కార్యదర్శులు శ్రీయుతులు టి.వి- ప్రకాశరావు ఎస్- సాజిద్ అలీ,చంద్రయ్య, కోశాధికారి వయ్యద్ మర్తుద్దీన్, మరో 8 మంది కార్యవర్గ సభ్యులుగా యెన్నికయినారు.

రేపు తేదీన మాంసపు దుకాణాల మూసివేత

హైదరాబాద్, ఏప్రిల్ 4

నగర మున్సిపల్ కార్పొరేషన్ పరిహద్దులలోని అన్ని మాంసపు దుకాణాలు, కసాయి దుకాణాలు వాటికి చెందిన చిల్లర అంగళ్ళు (మహావీర్ జయంతి పండుగ్గముతో) యీనెల 8వ మూసివేయబడతాయని మున్సిపల్ కార్పొరేషన్ విడుదల చేసిన పత్రికటనలో తెలుపబడినది.

సాధించగలమనీ అన్నారు.

విడియాలచంద్రశేఖరరావువందన సమర్పణ చేశారు. బందరు జయశ్రీ నటరాజ బృందము భరతనాట్య ప్రదర్శనలిచ్చారు. సభాకార్యక్రమాలకు ముందు శ్రీ నాగయ్య శ్రీ ఇంటూరికి, శ్రీ లింగమూర్తి, చిలకపూడి లోని పాండు రంగస్వామినీ దర్శించారు.

సింగరేణి ప్రాంతంలో భారీ విద్యుదుత్పత్తి

ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పూనుకోవచ్చునని శ్రీ అలగేశన్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కృష్ణానదీ నీటిని పుష్కలంగా వుపయోగించుకొనే ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మహారాష్ట్రంలో కావలసిన విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చునని కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖల స్టేట్ మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ నిన్న తెలిపారు.

రాష్ట్రాల విద్యుచ్ఛక్తి బోర్డుల అధ్యక్షుల సమావేశాన్ని నిన్న యిక్కడ శ్రీ అలగేశన్ ప్రారంభించారు. ప్రస్తుత పరిస్థితుల్లో కృష్ణ నీటిని పుష్కలంగా వినియోగించడం శ్రేయస్కరం కాదని మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలోని నేద్య భూముల ప్రయోజనాల దృష్ట్యాకే యీ నిర్ణయాన్ని కేంద్రం గైకొన్నదని శ్రీ అలగేశన్ వివరించారు.

మైసూరులోని కాశీపతి హైడల్ స్కీంద్వారా 7లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తి సాధ్యపడుతుందని శ్రీ అలగేశన్ అన్నారు. ఉభయ రాష్ట్రాలూ ఈ విద్యుత్తును పంచుకొనే ప్రాతిపదిక మీద ఈ హైడల్ స్కీం నిర్మాణంలో మహారాష్ట్రతో కలియ జానికి మైసూరు ప్రభుత్వం అంగీకరిస్తున్నదని కూడా ఆయన చెప్పారు.

గోదావరి నదీతీరంలో ఉంటున్న ఆంధ్రప్రదేశ్ సింగరేణి బొగ్గుగనుల ప్రదేశాన్ని బాగా వినియోగించుకొని అభివృద్ధికి తెస్తే బిహార్-బెంగాల్ ప్రాంతంలోని దామోదరలోయ కార్పొరేషన్‌వంటి విధంగా పారిశ్రామికోన్నతి సాధ్యమని శ్రీ ఎ. వి. అలగేశన్ యీ సమావేశంలో ప్రకటించారు. ఏ ఒక్క రాష్ట్రమైనా పూనుకొనాలంటే సింగరేణి ప్రాంతపు సంపత్తి వినియోగానికి సంపూర్ణ కృషి జరుపడం సాధ్యంకాకపోవచ్చు-కాబట్టి అక్కడ విద్యుదుత్పత్తికి మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లుకలిసి పూనుకోవడం బాగుంటుందని శ్రీ అలగేశన్ అన్నారు. కావేరి విషయంలోకూడా ఇలాగే 10 లక్షల కిలోవాట్ల విద్యుదుత్పత్తికి మైసూరు, మహారాష్ట్రాలు కలిసి పనిచేయవచ్చునని ఆయన పేర్కొన్నారు.

కాగా ఈ తరహా అంతర్ రాష్ట్ర సహకారానికై తగు వాతావరణాన్ని సుహృద్భావాన్ని సాధించాల్సిందిగా శ్రీ అలగేశన్ ఇంజనీర్లను కోరారు.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీ

లక్ష్యాలను మించిన ఉత్పత్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

భారత ఎరువుల సంస్థలకు చెందిన సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీలో అమ్మోనియం సల్ఫేటు, యూరియాల విషయంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరపు ఉత్పత్తి లక్ష్యాలను మించిన ఉత్పత్త

టెండర్ నోటీసు నెం. 28

దిగువ సూచించిన పనికి నెం. 2 ఫారములో రవాణా పద్ధతుల్లో రవాణాచేయు కంట్రాక్టర్ల నుండి, ప్రాజెక్టు ఇంజనీర్ సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు హైదరాబాద్ (అం. ప్ర.) లో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు అనర్హత నెలకొల్పబడిన తేదీ	టెండరు పత్రముల వెల	టెండరు పత్రములు అమ్మబడు తేదీ	టెండరు పత్రములు స్వీకరించు తేదీ	టెండరు పత్రములు తెరవబడు తేదీ
పనకర్ నగర్ రైల్వే స్టేషన్ మరియు ఫ్యాక్టరీ ప్రదేశమున రైల్వే సైడింగ్ వద్ద రైల్వే వాగన్ల నుండి ట్రక్కులతో పరికరములు, మిషనరీ అన్‌లోడింగ్ మరియు కూలీ పట్టి ఫ్యాక్టరీ వద్ద గల స్టోర్సుకు రవాణా చేయుట.	రు. 40,000/-	రు. 1,000/-	రు. న.పై. 4- 08	ఒక సంవత్సరం

(1) టెండర్లు 15-4-1963 సా॥ 3-30 గం. వరకు తీసుకోబడును.

(2) టెండర్లు 15-4-63 సా॥ 4-0 గం॥ లకు దిగువ సంతకం చేసిన వారిచే తెరువబడును.

(3) అంశముల షెడ్యూలు స్పెసిఫికేషనులతో టెండర్ ఫారము 8-4-1963 నుండి 12-4-1963 వరకు ఉ॥ 10-0 నుండి సా॥ 3-30 వరకు ఆఫీసు పని రోజులలో అమ్మబడును. టెండర్ డాక్యుమెంట్ ఖరీదు వాపసు యివ్వబడదు.

(4) ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెటు యివ్వగలిగిన కంట్రాక్టర్లు మాత్రమే పనికి టెండరు చేయుటకు అర్హులు.

(5) గెలుపొందిన కంట్రాక్టర్ పని పొందిన (7) రోజులలోపు ప్రాజెక్టు అధికారితో అగ్రిమెంటు కాండు ప్రాసి యివ్వవలెను.

(6) కోరబడిన డిపాజిట్ పైకం "ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్" పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌నందు చెల్లించవలెను. పై బారీసేర డాక్యుమెంట్ కూడా పైకం చెల్లించవచ్చును. అయితే చెక్కులు స్వీకరించబడవు.

(7) బయట ప్రదేశములలోని కంట్రాక్టర్లు టెండర్ డాక్యుమెంట్లు పొందదలచే యెడల పరోక్ష సమయములోపు పొందవలెను. పోస్టల్ రవాణాలో జరిగే ఆలస్యమునకు యీ సంస్థ ఎట్టి బాధ్యత వహించదు.

(8) భారీమిషనరీ, మృదువైన పనిముట్లు, పరికరముల నిర్వహణలో అనుభవముగల కంట్రాక్టర్లు మాత్రమే యీ పనికి టెండరు వేయవలెను. అట్టివారు తమ టెండరువెంట యిట్టివనుల నిర్వహించి యున్న జాబితాను జతపరుచవలెను. ఈ పని నిర్వహించుటకు కంట్రాక్టర్లు కలిగియున్న పరికరములు, వాహనములు కూడా పేర్కొనవలెను. ఈ సమాచారము యివ్వని టెండర్లు పూర్తిగా నిరాకరించబడును.

ఇండియన్ డ్రగ్స్ అండ్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ తరపున
తేది 22-3-1963
గాంధీభవన్
హైదరాబాద్-(అం.ప్ర.)

(టి. వీర్‌చాంద్ రాయ్)
ప్రాజెక్టు ఇంజనీర్
సింథెటిక్ డ్రగ్స్ ప్రాజెక్టు.

టెండర్ నోటీసు

కొత్తగూడెములో "స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్" భవనమును రు. 75,000/- ఖరీదులో నిర్మించుటకు రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 15-4-1963 సా॥ 3-0 గం. లోపు అందజేయవలెను. మరియు కోరబడిన డిపాజిట్ పైకము రు. 1,000/- వగదు లేక బ్యాంక్ డ్రాఫ్టుద్వారా దిగువ సంతకము చేసినవారి పేర వ్రాసి టెండరుతో జత పరుచవలెను. టెండర్ షెడ్యూళ్ళు మరియు స్పెసిఫికేషన్లు జతపరచబడిన భవనపు ప్లానులను స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ కొత్తగూడెం లేక చీఫ్ స్టోర్ అండ్ స్టేషనరీ డిపార్టుమెంట్ ఆవరణము, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హెడ్డాఫీసు హైదరాబాద్‌ల నుండి పెట్టుకు రు. 10/- చెల్లించి పొందవచ్చును.

చీఫ్ అకౌంటెంట్
స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్డాఫీసు: గన్‌ఫౌండ్రి
తేది 21-3-1963.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాద్ : డివిజన్

టెండర్ నోటీసు

1963-64 ఆర్థిక సంవత్సరంలో సైజు ¼", 3/8", ½", 1½", ¾" నుండి ¾" వరకుగల గ్రానైట్ స్టోన్ మెటల్ మరియు రద్దీమెటల్ పరిశుభ్రమైన మూసీ నది ఇసుక మరియు శాల్పిన యిటుకల సప్లయికి సీల్డు టెండరులు కోరబడుచున్నవి. నిబంధనలు, వివరములు (సికింద్రాబాద్ డివిజన్ ఇంజనీరింగ్ అకౌంట్స్ బ్రాంచి) కార్యాలయములో చూడవచ్చును.

టెండరులు, అడిషనల్ సిటీ ఇంజనీర్, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, సికింద్రాబాద్ డివిజనులో వుంచబడిన పెట్టెలో 11-4-1963 సా॥ 1-0 గంటలలోపు వుంచవలెను.

అడిషనల్ కమీషనర్ తరపున
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్

నేడే చూడండి! నేడే చూడండి!
పి. వి. వి. ఎస్. ఎం. ప్రొడక్షన్స్:

భట్టి విక్రమార్క

(క్రొత్తకావి) (తెలుగు)
తా॥ కారికారావు, ఎన్. టి. రామారావు, రేలంగి, గిరిజ.
దర్శకత్వం: జంపన సంగీతం: పెండ్యాల
తమిల్ టాకీస్- హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.



హైదరాబాద్-ఎ

శనివారం ఏప్రిల్ 6

405.4 మి (740 కిలోసై)

ఉ॥ 6-30 మంగళహారతి, 6-40 అం॥వా॥, 6-45 భక్తి రంజని, 6-55 మాతృభాష, 7-00 తెలుగు వార్తలు, 7-15 వస్తుశాంతం, 7-30 సంగీతకచేరి, 7-50 లలిత సంగీతం, 7-45 దేశభక్తి పాటలు (హిందీ), 8-00 అం॥వా॥, 8-15 విజయవాడవలె, 8-30 వ్యవసాయ సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము రంగస్థల కార్యక్రమము, సమర్పణ కార్మికులు గోముఖవ్యాఘ్రము రూపకం, దేశభక్తి గీతం, 1-00 వనితావాణి, 1-20 లలిత సంగీతం, 1-40 హిం॥వా॥ 1-50 తె॥వా॥, 2-00 హైదరాబాద్ వి వలె, 2-10 ఉ॥వా॥, 2-30 హైదరాబాద్ వి వలె, 2-30 వ్యవసాయ సమాప్తి.

3-30 బాలానందం, పిల్లల కార్యక్రమము, రారండోయి, ఆడుకుందాం, నాటిక, దొడ్డమ్మ కబుర్లు, మీపత్రములు 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వార్తలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 పత్రికా సమీక్ష, కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 భావాలి, 7-25 లోకగీతాలు ఉత్తరాలకు, జవాబులు (ఉర్దూ), 7-30 హైదరాబాద్ వి వలె, 7-45 అభిజ్ఞుల అభిప్రాయము, 8-00 ప్రసంగం (ఉర్దూ), 8-15 అంగ్ల ప్రసంగం, 8-30 తళ్లీ సురిడిరిలే, 8-40 విరామసంగీతం, 8-45 పరిచయ పత్రిక. 8-55 వస్తుశాంతం, 9-00 అం॥వా॥, 9-15 ఉ॥వా॥, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, పరిహద్దు ప్రాంతపు దేశభక్తి పాటలు, (ఢిల్లీ నుండి రిలే), 11-00 అం॥వా॥, 11-05 జాతీయ వరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మి (3355 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.20 మి (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 9-00 ప్రసారసమాప్తి.

42.02 మి (7140 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 వాతావరణ సూచన, ఎన్. ఎస్. శ్రీనివాస్: వేణువు 2-30 ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మి (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 ప్రసంగం, 7-45 హైదరాబాద్ ఎ వలె, 8-00 లయ విన్యాసం: త్రిపుటతాళం, 8-15 హైదరాబాదు ఎ వలె, 9-15 ఇండియా-వైవాధూతలు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మి (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 ప్రసార విశేషాలు, 6-40 అం॥వా॥, 6-45 భక్తి రంజని, 6-55 మాతృముఖ్యాత్మ, 7-00 తె॥వా॥, 7-15 వేద పఠనం, 7-30 సంగీత శిక్షణ, 7-30 వాద్యబృందం, 8-00 అం॥వా॥, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 పిల్లల మూర్తిఉత్సవ, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం 1-00 వనితావాణి, శ్రీలకార్యక్రమం ఓ రమణి విరచితి. శివరామరావు గేయం ప్రసిద్ధ సందేశాలు - వైద్యే సాహసే లక్ష్మీ: ప్రసంగము, కావ్య పఠనం ఈనాటి విశేషాలు, ప్రోతల ఉత్తరాలు సుంగళం. 1-30 భారత దేశం వైవిధ్య రూపకము, 1-40 సాం॥వా॥, 1-50 తె॥వా॥, 2-00 వాతావరణ సూచన. బొమ్మరిల్లు. పిల్లల కార్యక్రమం, రారండి రారండి కలసి పాడుదామా మన వారసత్వం - పురుషోత్తముని పొరుషం, వాటిక. బాలబృందం, ఆవి, ఇవి తటాలాసంచి సువాసిట, పెంపు, 8-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రసారములు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, వసంత సమీరము, సంగీత రూపకం, తచనము. కృష్ణమూర్తి మార్కెటుసమీక్ష పరిశుభ్రత, ధరలు, జాతావరణము, 7-00 తె॥వా॥, 7-15 గ్రామస్థుల కార్యక్రమము దేశభక్తి గేయము విశేషాలేమిటి, చేయంగల విన్నపాలు 7-30 దేశ రక్షణ మన కర్తవ్యము, ప్రసంగం, 7-40 విరామ సంగీతము, 7-45 అభిజ్ఞుల అభిప్రాయము, 8-00 ఫిల్ము సంగీతం, 8-15 ఉభయ కుశలోపరి, ప్రోతలఉత్తరాలకుజవాబులు. 8-30 ఢిల్లీ నుండి రిలే, 8-40 లలిత సంగీతం, 8-55 వస్తుశాంతం, 9-00 అం॥వా॥, 9-15 ఇండియా-వైవా ధూతలు 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమం సరిపొద్దు ప్రాంతపు దేశభక్తి పాటలు, (ఢిల్లీ నుండి రిలే). 11-00 అం॥వా॥, 11-05 జాతీయ వరణ సూచన, ప్రసార సమాప్తి.

శ్రీమతి రోషన్ ఖానం అపహరణ కేసు విచారణ

ఏప్రిల్ 8వ తేదికి వాయిదా

హైదరాబాద్, ఏప్రిల్ 4

నిటి ప్రిమినల్ కోర్టులో నిన్న విచారణకు వచ్చిన శ్రీమతి రోషన్ అపహరణ కేసును నగర 7వ మేజస్ట్రేటు శ్రీ జమాలుద్దీన్ వాయిదా వేశారు. కేసులో సంబంధమున్నదని అనుమానించబడ్డ వారిలో ఒకడయిన రామచంద్ర సింగు అనారోగ్యకారణాల వల్ల కోర్టుకు హాజరు కానందున మేజస్ట్రేటు కేసు విచారణను వాయిదా వేయవలసి వచ్చింది. అనుమానితుడయిన రామచంద్ర సింగు అనారోగ్యానికి గురియైనట్లు ఒక మెడికల్ సర్టిఫికెటు కోర్టులో దాఖలు చేయబడినది. ఈ కేసు సందర్భములో పోలీసు అధికారులు చార్జిషీటు దాఖలుచేశారు. దీని విచారణ ఈ 8వ తేదికి వాయిదా వేయబడినది.

గత నెల 18వ తేది సాయంత్రము సుమారు 7-30 లకు శ్రీమతి రోషన్ ఖానం గోషామహల్ ప్రాంతములోని దర్జీ దుకాణము నుంచి తన యింటికి తిరిగి వస్తున్నట్లు పోలీసుకూపన్ కేసులో తెలుపబడినది.

ఈ సంఘటనలో సరళవిధమున్నట్లు అనుమానించబడ్డ వ్యక్తులు శ్రీమతి రోషన్ ఖానందర్జీదుకాణం నుంచి తన యింటికి జరుగుచేరిన సమయంనుంచి ఆమెను అనుసరించారని వారిలో మోయిన్, సర్దార్ అనేయిద్దరు ఒక మోటారు టాక్సీలో కూర్చొని టాక్సీని శ్రీమతి రోషన్ ఖానంవచ్చే మార్గానికి యెదురుగా దూరాన నిలిపివుంచవలసిందనిటాక్సీడ్రైవరుకు అదేశించారు.

వైఎర్, అలీఫహల్వాన్ లుచాటుగా ఆమెను అనుసరించారని ప్రాసిక్యూషనులో చెప్పబడినది శ్రీమతి రోషన్ ఖానని రోడ్డుమెంట నడుస్తూ టాక్సీ వున్న చావులోకి కిరాగానే కారులో వున్నయిద్దరు కారు తలుపులు తెరిచారని రోడ్డుమీదవున్న యిద్దరు ఆమెను కారులోకి బలవంతాన తోశారని ప్రాసిక్యూషనులో తెలుపబడినది.

అల్లుల్ క్వయూం అనే ఒక చిన్న పిల్లవాడు సంఘటనను తిలకించి మోటారుటాక్సి నెంబరును గుర్తుపెట్టుకొని పోలీసులకు తెలియచేశాడు. పోలీసు అధికారులు ఆ రాత్రే ఉప్పల్ గ్రామము జిమీపంలోని ఒకపూరి గుడిసెలో రోషన్ ఖానవున్నట్లు కనుగొని అనుమానితులను అరెస్టు చేశారు. కేసులో ప్రాసిక్యూషన్ తరపున పోలీసు ప్రాసిక్యూటింగు ఆఫీసర్ శ్రీ హనుమంతరావు, రామచందర్ సింగు తరపున శ్రీ షరీఫ్ అహ్మద్ (అడ్వొకేటు) పనిచేస్తున్నారు.

(ఎ.ఎస్.ఎస్.)

రష్యా చంద్రమండల రాకెట్

సగందూరం గడిచిందట

మాస్కో, ఏప్రిల్ 4

రష్యా ప్రయోగించిన వాల్గువ చంద్రమండల రాకెట్ యిప్పుడు అంతరిక్షంలో ప్రయనిస్తూ నిన్నటికి భూమిమండి 186 వేల మైళ్ల దూరానికి వెళ్ళినట్లు తెలుపబడింది. అంటే చంద్రమండలానికి దాదాపు సగం దూరము గడిచిందన్నమాట. ఈ రాకెట్‌లోని అన్ని యంత్రాలూ సరిగానే పనిచేస్తున్నాయనీ సంకేతాలు సరిగానే చేరుతున్నాయనీ టాస్ వీర్కొన్నది.

రవాణా పరిశోధన వ్యవహారాల డైరెక్టర్ కార్యాలయం ఏర్పాటు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కేంద్ర రవాణా, కమ్యూనికేషన్ల మంత్రిత్వశాఖలో ఒకప్రత్యేకయూనిట్టుగా రవాణా పరిశోధన డైరెక్టర్ కార్యాలయము ఒకటి ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యాలయము రోడ్లు, రోడ్డుద్వారానూ, నదులు, కాల్వల ద్వారానూ జరిగే రవాణా రంగాలలో ప్రస్తుతపు అభివృద్ధి కార్యక్రమాలకు, ముందుండి ప్రారంభించడానికి ఉద్దేశిస్తున్న కార్యక్రమాలకు సంబంధించిన ఆర్థిక విషయాలను పరిశీలించి, కాలాటికి పెరుగుతున్న యీ రవాణా అవసరాలను తీర్చడానికి పెట్టుబడిపెట్టే విషయములో ప్రభుత్వానికి సలహాలు ఇస్తుంది.

రామన్నపేట పైలట్ ప్రాజెక్టు స్కీము

(మా. వి.)

నల్లగొండ, ఏప్రిల్ 4

రామన్నపేట పైలట్ ప్రాజెక్టు స్కీములో భూసార పరిరక్షణకు శాపిటూర్ కంటింగ్‌కుగాను సుమారు 18 వేల రూపాయలు కేటాయించినట్లు రామన్నపేట సమితి యస్.ఇ.ఓ. తెలియచేశారు. స్థానికములో ఒక ట్రేనింగ్ సెంటర్ కూడా నెలకొల్పబడగలదన్నారు. సమితి సాధారణ సమావేశములో 133 కేరంబోర్డులు 205 పరిశాలయ పుస్తకాలు, 488 లు అడెల్టు లిటరేచర్ సెంటర్‌కు కేటాయించినట్లు తెలియచేయబడినది.

నాగారం గ్రామీణ రేడియో గోష్ఠి

నాగారము గ్రామంలో రేడియో రూరల్ ఫోరం స్థాపించబడినది. ఈ ఫోరంకు స్థానిక పంచాయతీ కమిటీ అధ్యక్షులు శ్రీ విశ్వనాథం అధ్యక్షులుగా శ్రీ సత్యయ్య కన్వీనర్‌గా 30 మంది సభ్యులుగా ఎన్నికచేయబడినారు. ఈ సందర్భములో ఒక సమావేశములో నల్లగొండ జిల్లా పాలనం ఆంధ్రముల అధికారి ప్రసంగిస్తూ ప్రతి నాల్గు కమ్యూనిటీ రేడియో కేంద్రాలకు ఒక రూరల్ ఫోరం యేర్పాటు జరుగవలసియున్నదన్నారు. భారత ప్రభుత్వ ప్రణాళికా ప్రచారాధికారి కూడా ప్రసంగించారు.

కట్టంగూరు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

కట్టంగూరు ఉన్నత పాఠశాలవార్షికోత్సవము ఇటీవల జరుపబడినది. ఈ వార్షికోత్సవానికి నల్లగొండ జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ జి.యస్. రెడ్డి, శ్రీమతి జి.యస్. రెడ్డి పరిషత్ కార్యదర్శి శ్రీ సుబ్బయ్యచౌదరి మొదలగు ప్రముఖులు పాల్గొన్నారు. కొన్ని సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ముగిసింది.

బిహార్ అసెంబ్లీ నుండి సోషలిస్టు గెంటివేత

పాట్నా, ఏప్రిల్ 3

బిహార్ శాసనసభ సోషలిస్టు గ్రూపు నాయకుడు రామ్‌సేవక్ సింగు స్పీకర్ నిరాకరించినట్టి జాయిచా తీర్మానము లాని అంశాల చదవ ప్రారంభించగా స్పీకర్ ఉత్తర్వుపై మార్షల్ మరో ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ల సహాయముతో శాసనసభనుండి తొలగించివేశాడు. స్పీకర్ రామ్‌సేవక్ సింగును వెళ్ళిపొమ్మని కోరినా వినకుండువల్ల బలప్రయోగము చేయవలసివచ్చింది.

నాగార్జునసాగర్ వద్ద శిక్షణ శిబిరం

ఈ నెల 1వ నుంచి 18 వరకు నిర్వహించుటకు నల్లగొండ యువజన కాంగ్రెస్ నిర్ణయము

హైదరాబాద్, ఏప్రిల్ 4

నాగార్జునసాగర్ వద్ద ఒక శిక్షణ శిబిరాన్ని రాష్ట్ర ఖాదీగ్రామ పరిశ్రమలబోర్డు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి పర్యవేక్షణ క్రింద ఈ నెల 10వ తేదీనుంచి 18వ తేదీవరకు నిర్వహించుటకు నల్లగొండ యువజన కాంగ్రెస్ కమిటి నిశ్చయించింది. నల్లగొండజిల్లాలోని వివిధ పంచాయతీ సమితులకు చెందిన వందమందిరాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 50మంది యీ శిబిరంలో శిక్షణ పొందుతారని తెలుస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శిబిరాన్ని ప్రారంభిస్తారు. రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటిబ్రహ్మయ్య శిబిరం ప్రారంభోత్సవ సభకు అధ్యక్షత వహిస్తారు. రాష్ట్ర మంత్రులలో చాలమంది తదితర ప్రముఖులు శిబిరంలో ఉపన్యాసాలిస్తారని భావించబడుచున్నది. నాగార్జునసాగర్ వద్ద శిబిరము నిర్వహించేందుకుఅవసరమైనఏర్పాట్లు చురుకుగా సాగుచున్నవి. శిబిరం నెలకొల్పే ప్రాంతానికి "నందీవనగర్" పేరు పెట్టబడినది. నల్లగొండజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఒక ఆహ్వాన సంఘమేర్పాటు చేయబడినది. మోటూర్ సమితి అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమరెడ్డి సంఘ కార్యదర్శిగా నియమితులయినారు. శ్రీ పి. గోవర్ధన్ రెడ్డి ఈ శిబిరాన్ని నిర్వహిస్తారు.

రక్షణ నిధికి 92 వేలు విరాళం

నల్లగొండ కలెక్టర్ చే ముఖ్యమంత్రికి సమర్పణ

నల్లగొండ, ఏప్రిల్ 4

రూరల్ ఇండస్ట్రీస్ పైలట్ ప్రాజెక్టు ప్రారంభించుటకయి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి యీ నెల 3వ యిక్కడకుచేరగా ఆయనకు నల్లగొండజిల్లా కలెక్టర్, జిల్లా పౌర రక్షణ కమిటీ అధ్యక్షులు శ్రీ అల్లయార్ ఖాన్ రూ. 92,445లు మొత్తాన్ని రక్షణ నిధికి విరాళముగా సమర్పించి జిల్లాలోజరిగిన నిధివసూళ్ళ వివరాలనువివరముగా తెలియచేశారు.

ఆయుర్వేద శాఖకు ప్రత్యేక మంత్రి

ఆయుర్వేద బోర్డు అధ్యక్షుని అభ్యర్థన

మాచెర్ల, ఏప్రిల్ 4

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు అధ్యక్షులు డా॥ వై. సూర్యనారాయణరావు ఆయుర్వేద విధానము అభివృద్ధి పొందుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వములో నొకమంత్రిని నియమించుట అవసరమని అభ్యర్థన చేశారు.

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి గుంటూరుజిల్లా శాఖ వైజ్ఞానికసభలు మాచర్లలో జరుపబడినవి. సభలకు డా॥ వై. సూర్యనారాయణరావు అధ్యక్షత వహించారు. డా॥ యం. విశ్వేశ్వరశాస్త్రి (ఎక్సు ఇండియన్ మెడిసిన్ స్పెషల్ ఆఫీసరు ఎ.పి.) ప్రారంభంచేశారు. విశేష మహామండలి ప్రధాన కార్యదర్శి శ్రీ కవిరాజమోహన్ సభాపరిచయముచేస్తూ త్వరలో ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద విధానములు క్రమపద్ధతిని రూపొందించుటకు ఒక మహాసభ జరుగగలదని, వివిధ వర్గములకు చెందిన అభిప్రాయములు పరిశీలించి ఒక పథకమును రూపొందించి శాసనత్వ దృష్టికి తేవడం జరుగాలని ఇందుకు ఆయుర్వేద పురోభివృద్ధిని కోరువారంతా తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు.

సభా ప్రారంభకులు ఆయుర్వేద ఆచార్య శ్రీ విశ్వేశ్వరశాస్త్రి ప్రసంగించుచు ఆయుర్వేద జ్ఞానాభివృద్ధికి వైజ్ఞానిక సభలు జరుపుట ఎంతో అవసరమని ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి, శాఖాసంస్థలు పూనిక వహించుట ముదావహమని అభినందించారు. పిమ్మట "ఆధునిక వైద్యపరిశోధనలు ఆయుర్వేద వైద్యోపయోగము" అనువిషయమై ఉపన్యసించారు. సభాధ్యక్షులుఆయుర్వేదఉద్యమక్రమపద్ధతిని సూచించి ఇందుకు ప్రభుత్వం ఆయుర్వేదశాఖామంత్రిని ఏర్పరచుట అవసరమని సూచించారు. తరువాత "పైధాయిడు, సన్నిపాతజ్వరములు" అను విషయముపై ఉపన్యసించారు. "శారీర విజ్ఞానము"ను గురించి ఆయుర్వేదాచార్య శ్రీ శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రి ఉపన్యసించారు. "ఆయుర్వేదము, దీర్ఘాయువు" అనువిషయముపై శ్రీ మల్లెల శోభనాచల భక్తవత్సలి "పదర వ్యాధులు-వాని చికిత్స"లను గురించి శ్రీ ముదిగొండ లింగమూర్తి అయ్యవారు "అనుభవ చికిత్సలు" గురించి శ్రీ పిరిపురపు పేతు మాధవరావు ప్రసంగించారు. "గ్రామపారిశుద్ధ్యము-మలత్ర చికిత్సలు" అను విషయమై శ్రీ అవనిగడ్డ నాగభూషణం మాట్లాడారు. తరువాత విలువిద్యా ప్రదర్శనములు, పల్నాడువీరచరిత్రకు సంబంధించిన పద్య పాఠ్యాభినయములు జరుపబడినవి. జిల్లా శాఖా కార్యదర్శి శ్రీ పుల్లాపంతుల గవరయ్యపంతులు వందన సమర్పణ చేశారు.



6వ సంయుక్త వారం:
ప్రతివారు తప్పక చూడవలసిన ప్రబోధాత్మక చిత్రం.

చిత్రాలయా సమర్పించు శ్రీధర్స్ వారి.

దిల్ ఏక్ మందిర్

మీనాకుమారి,
రాజేంద్రకుమార్,
రాజ్‌కుమార్,
మన్ మోహన్ కృష్ణ,
అచలాసచ్‌దేవ్,
మహమూద్,
సుశాంతో టె వటించినచిత్రం.

కథ దర్శకత్వం:
శ్రీధర్ (పెళ్ళికానుక ఫేమ్)

సంగీతం:
శంకర్ - జైకిషన్

కెమెరా:
వి సెంట్

SRIDHAR'S DIL EK MANDIR

జంటనగరాలలో మేటి ఎయిర్ కండిషన్డు థియేటర్స్‌లో

నౌరంగ్ హైదరాబాద్ & ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30,

మరియు ప్రకాశ్ గుల్బర్గా గుల్జార్ వరంగల్
— చిత్రలోక్ విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
జగపతి పిక్చర్స్ వారి:

ఆరాధన

(క్రొత్తకావి) (తెలుగు)

తా: నాగేశ్వరరావు, సావిత్రి, జగ్గయ్య, గిరిజ, రేలంగి, రమణారెడ్డి, రాజశ్రీ, రీటా, డా॥ శివరామకృష్ణయ్య, డా॥ రాజారావు.

అంజలి - టిల్క్స్ సినిమా (సికింద్రాబాద్)
జనరల్ బజార్, ఫోన్: 74315.

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
—వాణి రిలీజ్

28వ వారం
జయంతి పిక్చర్స్ పౌరాణిక చిత్రం

శ్రీకృష్ణార్జున యుద్ధము తెలుగు

ప్రభాత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-15, 9-30
—విజయ విడుదల.

నేడే 3-00 గం. గొప్ప విడుదల
నవీన చిత్రాన్

సవతి కొడుకు (తెలుగు)

దర్శకత్వం: వై. రంగారావు.
తా: ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, జానకి, గిరిజ, బాలకృష్ణ.

రాహత్ సుమీరాబాద్ రీగల్ ఖైరతాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్
అదనపు రోజు
ఆటలు: 3-00, 6-30 మరియు 9-30. గం.
—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

8వ సంయుక్త వారం
ప్రతిచోట బాక్స్ ఆఫీసు రికార్డు పొందుచున్న ఉత్తరు చిత్రం

ఓ. పి. రల్హన్స్:

గెహరాదాగ్

నిర్మాత మరియు దర్శకుడు: ఓ. పి. రల్హన్. సంగీతం: రవి.

తా॥ రాజేంద్రకుమార్, మాలాసిన్హా, ఉషాకిరణ్, మదన్‌పురి, మన్ మోహన్ కృష్ణ, లలితాపవార్, సుందర్, రాగిణి.

జమ్ ఖుద్ (పూర్తిఏర్ కండిషన్డు) హైదరాబాద్. మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-30, 9-30.
—శ్రీ కాలాజీ పిక్చర్స్ విడుదల.

ఇంపీరియల్ నేషనల్ థియేటర్ (రిజిష్టర్డు) హైదరాబాద్ సహాయార్థం.

వాహినీ వారి:

బంగారుపాప

(రాష్ట్రపతిచే బంగారు పతకం పొందిన చిత్రం)

తా: ఎస్. వి. రంగారావు, జగ్గయ్య అమున, కృష్ణకుమారి.

ప్రభాత్ టాకీసులో

7-4-68 ఉ॥ 8-00 గం. కు

నేడు సా॥ 3-00 గం. విడుదల

రేచుక్క పగటిచుక్క

తా: ఎస్. టి. రామారావు, రేలంగి, రంగారావు, అంజలి, కన్నాంబ.

నూర్ మహల్

అంబర్ పేట

ఆటలు: 3-00, 6-15, 9-30



బేగంపేటలోని హైదరాబాద్ పబ్లిక్ స్కూలు వార్షిక క్రీడోత్సవాలకు ఏప్రిల్ 2 న గవర్నర్ శ్రీ ఎస్. ఎం. శ్రీ పగేళ్ అధ్యక్షతవహించి క్రీడా విద్యార్థులను తిలకిస్తున్న దృశ్యాలు.

నేడే చూడండి

వసంత్ - హైదరాబాద్. నటరాజ్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-45.

మరియు రాజరాజేశ్వరి వరంగల్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మం

—త్రిమూర్తి రిలీజ్

ఆంధ్రప్రదేశ్‌లో కల్తీ ఆహార నిరోధం

ఆరోగ్య శాసనాలు

పుష్టికర ఆహారం, కల్తీ ఆహారం అనే విషయాలు రెండూ పరస్పర సంబంధం కలిగివున్నాయి. ఆరోగ్య పర్యవేక్షణ, ఈ రెండుశాఖలలో ఒకదానిపైన ఒకటి ఆధారపడి వున్నాయనే విషయం అందరికీ సువిదితమే. ఏజాతి ప్రజల ఆరోగ్యమైనా, తగురీతిగా పరిరక్షించబడాలంటే ఆహారం పుష్టికరమైనది మాత్రమే కాకుండా, పరిశుభ్రముగా కూడా వుండాలి. ముఖ్యంగా ఆహారములో పుష్టికరపదార్థాలు తక్కువగా వున్న మనదేశంలో ఇది మరీఅవసరం. దేశంలోని వివిధ భాగాలలో ఆహార పర్యవేక్షణజరుపగా ప్రజలకు నిర్దిష్టపౌష్టిక ఆహారం లభ్యంకావడంలేదని తేలింది. దూరంగా ఆలోచిస్తే జాతిప్రగతి, ఆరోగ్యమూ పరిశుభ్రమైన పౌష్టిక ఆహారం లభించడంపైన ఆధారపడి వుంటుంది. రాష్ట్రాలలోని ప్రజారోగ్య శాఖలన్నీ ఈ విషయంపట్ల అత్యధిక శ్రద్ధవహించాల్సిన ఆవశ్యకం ఎంతైనా వుంది. భారత దేశములో ఇటీవల ఆహార పదార్థాలు కల్తీ చేయడం ఒక ప్రమాదకరమైన సమస్యగా తయారైంది. కల్తీ ఆహారం, పక్షపాండర్డు ఆహారం తీసుకోవడంవల్ల దేశ ప్రజల ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదము కలుగుతున్నది. ఆహార పరిశ్రమలో పాంకేతిక విజ్ఞానాభివృద్ధితో పాటు ఆహార కల్తీ పద్ధతులు గూడా కడు నేర్పుతో పెంపొందుతున్నాయి. అందువల్ల మంచి ఆహారాన్ని, కల్తీ ఆహారాన్ని సులభరీతిగా గుర్తుపట్టడం సాధ్యంకాదు. అందుకని భారత ప్రభుత్వం ఈసమస్యవల్ల కలిగే తీవ్ర ప్రమాదాన్ని గుర్తించి, బహుళ వ్యాక్తిలోవున్న కల్తీ ఆహార పదార్థాలను తక్షణం అరికట్టేందుకై 1954 వ సంవత్సరంలో కల్తీ ఆహార నిరోధక (కేంద్రం) చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఆతరువాత 1955లో ఆ చట్టం క్రింద నియమావళి రూపొందించింది. అమ్ము, కాశ్మీరులలో తప్ప ఇతర అన్ని రాష్ట్రాలకు ఈ చట్టం వర్తిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ ప్రాంతాలలో, స్థానిక అధికారులద్వారా ఈచట్టాన్ని అమలు పరుచుకొంటాయి. అయితే కేవలం శాసనం చేసినంత మాత్రాన సమస్య పరిష్కారం కాదు. కేంద్రప్రభుత్వం, రాష్ట్రప్రభుత్వాలు, స్థానికసంఘాలు మాత్రమేకాక. ఉత్పత్తిదారులు, వ్యాపారస్తులు, ప్రజలు అందరూ కలసి, సమిష్టిగా కృషిచేసి ఈ ప్రమాదాన్ని అరికట్టాలి. దుష్టదాయకమైన కల్తీని దేశంనుంచి పూర్తిగా పారద్రోలాలి.

కల్తీ ఆహారం కాని, దాన్ని అరికట్టడానికై శాసనరీత్యా చర్యలు తీసుకోడం కాని, మన దేశానికి కొత్త విషయం ఏమీ కాదు. 1954 సంవత్సరం ఆహార కల్తీనిరోధక (కేంద్రం) చట్టం అమల్లోకి రావడానికి పూర్వమే వివిధ రాష్ట్రాలు వేరువేరుగా శాసనాలు చేశాయి. అయితే రాష్ట్రాలు చేసిన శాసనాలు, ఈ కల్తీపద్ధతులను అరికట్టడానికి సమగ్రంగా లేకపోవడం వల్ల. న్యాయస్థానాల ద్వారా విచారణలు జరిపించి కల్తీచేసిన వేరస్థులను శిక్షించడానికి వీలుగా కేంద్ర శాసనం ఒకటి రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం భావించింది. 1954 సంవత్సరపు ఆహార కల్తీ నిరోధక (కేంద్రం) చట్టం అమల్లోకి వచ్చిన తేదీ లగాయతు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై చేసిన శాసనాలు అంతరించి పోయినాయి. కాగా, ఈ చట్టంవల్లకొన్ని సౌకర్యాలు, కలుగుతున్నాయి. అవి దిగువ పేర్కొనబడ్డాయి.

1. భారత దేశమంతటా ఒకే తీరులో వర్తించే విధంగా ఒకే విధమైన ఆహార స్థాయిలతోపాటు ఆహార చట్టాన్ని అమలు పరచటం.

2. పదరు చట్టపు (3) వ నిబంధన క్రింద ఈ చట్టపు నిర్వహణలో ఏర్పడు సమస్యలను గూర్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అన్ని స్థాయిలలో సలహాలు ఇచ్చేందుకై ఆహార స్థాయిల కేంద్ర సంఘాన్ని నియమించటం.

3. ఈ చట్టపు (4)వ నిబంధనక్రింద కలకత్తాలో కేంద్ర అపెల్లేట్ ఆహార పరిశోధనాలయాన్ని స్థాపించడం పబ్లిక్ ఆనలిస్టు నివేదికను ధృవీకరించేయడానికి వ్యాపారస్థులు పూనుకొనేట్లయితే అందుకు వారికి అవకాశం కల్పించే నిమిత్తం, ఈ పరిశోధనాలయం ఏర్పడింది.

4. ఈ చట్టపు 10 (7) వ నిబంధన క్రింద కల్తీ చేయబడినట్లు అనుమానించబడ్డ ఆహార పదార్థాల నాంపిల్ తీసుకోవడం లేక వాటిని ఇప్పుచేయడం అవసరమయ్యే సమయంలో ఆహార పరిశీలనాధికారి (ఫుడ్ ఇన్స్పెక్టర్) తీసుకున్నచర్య. అతను అవలంబించిన దృక్పథంవల్ల ఇద్దరు పాత్యులను తీసుకుని వచ్చుటకు వీలుగా నిబంధన రూపొందించడం.

1958 నవంబరు, 1 తారీఖున ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు ఏకమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరించడంతో కేంద్ర ప్రభుత్వ ఆహార కల్తీ నిరోధక చట్టం ఈ రాష్ట్రానికి వర్తింపు చేయబడింది. రాష్ట్ర ప్రభుత్వం విశాల హైదరాబాదు కార్పొరేషన్ పరిమితులలోవున్న ప్రాంతాన్ని "ఒక స్థానిక ప్రాంతంగా"ను మిగిలిన ప్రాంతాన్నంతటిని మరొక "స్థానిక ప్రాంతం"గా ఈ చట్టము ప్రకటిస్తూ ఈ చట్టపు 8 వ నిబంధన క్రింద మొదటి దానికి కార్పొరేషన్ లేబొరేటరీలోని కెమికల్ ఆనలిస్టునూ, రెండవ దానికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్‌లోని ప్రభుత్వ ఆనలిస్టును పబ్లిక్ ఆనలిస్టుగానూ నియమించింది. ఈ చట్టపు (9)వ నిబంధనను అనుసరించి స్థానిక సంఘాల శానిటరీ ఇన్స్పెక్టరు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, మునిసిపల్ మరియు జిల్లాల హెల్తుఆఫీసర్లు ఫుడ్ ఇన్స్పెక్టర్లుగా నియమించబడ్డారు. ఈచట్టపు (34)వ సెక్షను ప్రకారము ప్రభుత్వము నియమావళిని రూపొందించి ప్రజారోగ్య శాఖ డైరెక్టరును రాష్ట్రానికంతటికీ "ఫుడ్ హెల్తు" అధికారిగా నియమించింది. ఫుడ్ ఇన్స్పెక్టర్లు, ఉత్పత్తిదారులు, చిల్లర వ్యాపారస్తులు, టోకు వ్యాపారస్తుల వద్దనుంచి వివిధ రకాల ఆహారపదార్థాల నాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షలకొరకు పబ్లిక్ ఆనలిస్టుకుపంపారు. కల్తీ చేసిన వ్యాపారస్తులపై వ్యాయస్థానాలలో కేసులు పెట్టి వారికి రు.100 మించి రు.1000 వరకు జరిమానాగాని, కొన్ని నెలల నుంచి రెండేండ్లవరకు శిక్ష విధించడంగాని లేక రెండు శిక్షలువిధించడంగాని జరిగింది. రెస్టారెంటులు, హోటళ్ళు, అల్పాహారశాలలు ఇతర భోజనశాలల్లోఆహారపారిశుద్ధ్యం, ఇతర ఆరోగ్యకర పద్ధతులు అమలుపరచబడ్డాయి. శానిటరీ ఇన్స్పెక్టర్లూ హెల్తుఆఫీసర్లు, వాటిలో విక్రయము జరిగే ఆహార పదార్థాలను తరుచుగా పరీక్షిస్తున్నారు. లైసెన్సులు రద్దు చేయడంగానీ, కేసులు పెట్టడంగానీ చెడిపోయిన ఆహార పదార్థాలను నాశనముచేయడముగానీ మున్నగుచర్యలు గైకొంటూ, ఈ హోటళ్ళు వగైరాలలో పారిశుద్ధ్యపు పేర్పాట్లు అమలు జరిగేట్లు ఈ అధికారులు పని చేస్తున్నారు. అంతేగాక ప్రాంతీయ స్థాయిలో ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టర్లు, హెల్తు ఆఫీసర్లు, వివిధ వ్యాపారస్తులు, వ్యాపారసంస్థలుకలసి అప్పుడప్పుడు సమావేశాలు ఏర్పాటు చేసి ఈచట్టపు నిబంధనలు అమలుజరిగే తీరును వివరంగా చర్చించి అందులో ఏవైన లోపాలువుంటే వాటిని సాధ్యమైనంతవరకూ లొంగించడానికి తగిన చర్యలు గైకొనబడుతాయి. కల్తీపద్ధతులను నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి వ్యాపారస్తులకు, ప్రజలకూ నచ్చచెప్పడానికి ఇలాంటి సమావేశాలు చర్యలు, తోడ్పడుతాయి.

ఈచట్టపు నియమావళికి అనుగుణముగా ఆహార పదార్థాలను పరిశోధించడానికి తగినన్ని పరిశోధనా సంస్థలు లేకపోవడంవల్లనూ, యోగ్యత గల అనలిస్టుల కొరత వుండడం వల్లనూ, తెలంగాణా ప్రాంతములో పరిశీలనా నిమిత్తము ఆహారపదార్థాలనాంపిల్స్ తీసుకోవడం ఇంతవరకు సాధ్యము కాలేదు. ఆంధ్ర ప్రాంతములో ప్రస్తుతమువున్న ఫుడ్ ఇన్స్పెక్టర్లు పంపవలసిన ప్రతిఆహార పదార్థపు నాంపిల్స్ కోటాను పెంచడానికి వీలులేక పోతున్నది. ఈ పరిస్థితి చక్కదిద్దడానికి రాష్ట్రప్రభుత్వం అవసరమైన చర్యలు గైకొంటున్నది.

పైన పేర్కొనబడిన శాసనాలు, విజ్ఞానబోధక విషయాల ఫలితముగా ముందుముందు రాష్ట్రములో కల్తీ ఆహారాన్ని అదుపులో పెట్టి పటిష్టమైన ఉద్యమం జయలు దేరడానికి అవకాశము ఏర్పడుతోంది. మన దేశములో పుష్టికరమైన ఆహారము లేకపోవడం అనేక వ్యాధులకు మూలకారణ మవుతున్నది, ఈఉద్యమము ఫలితముగా ఒకవిధముగా పుష్టికరమైన ఆహారంలో పాలిని తొలగించడానికి తూడావీలు కలుగుతోందని ఆశింపబడుతున్నది.

(ఏప్రిల్ 7 న ప్రపంచారోగ్య దినోత్సవము సందర్భముగా ప్రచురితం-సం॥)

డా॥ గులాంఅహమద్
(ప్రజారోగ్య శాఖ డైరెక్టర్,)
డా॥సి.రామచంద్రరావు
(ప్రజారోగ్యశాఖ అసిస్టెంటు డైరెక్టరు)

నేడే 2-45 మ్యాట్నీతో ప్రారంభం

పరమానందయ్య శిష్యులు

(తెలుగు)

తా॥ వాగేశ్వరరావు, సి. ఎస్. ఆర్. రేలంగి, శివరావ్. గిరిజ, లక్ష్మీరాజ్యం, సీత, కనకం.

సాగర్ టాకీస్- హైదరాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30 గం॥

—ఉదయశ్రీ విడుదల

ఎన్నడూ చూడని మహత్తర ప్రదర్శనమునకు నేడే మీ సీట్లు బుక్ చేసుకోండి.

ప్రఖ్యాత అమెరికన్ ఇంద్రజాలకునిచే ప్రదర్శించు

జాన్ కల్వర్ట్ (JOHN CALVERT)

హైదరాబాద్ ఎడ్యుకేషనల్ సొసైటీ సమర్పించు అత్యుత్తమ ప్రదర్శనం.

1963 ఏప్రిల్ 8 నుండి 10 తేదీవరకు ప్రతిరోజు సా॥ 6-0 గం.కు

రవీంద్రభారతి (నేషనల్ థియేటర్) నందు

ప్రపంచములోని అందమైన బాలికలతో స్టేజిపైన నిరవధికంగా 2-30 గం. కార్యక్రమం

ప్రవేశరుసుము: ప్రతిరోజు రు. 20/- 10/- 5/- 3/-

(Bahar) రవీంద్రభారతిలో ప్రతిరోజు ఉ॥ 9-30 నుండి సా॥ 6-00 గం॥ వరకు అడ్వాన్సు బుకింగ్

Edited printed and pblished by N. Nrothm Reddy
M. A. tor theGolkondaPublication Ltd at Golkonda
Printing Press Hyderabad (A. P)

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ రక్షణనిధికేకరణలో అనిర్దిష్టమయిన మొత్తము ను మించినదని అన్నారు- నల్లగొండ జిల్లా నుంచి 12వ్వర అతలు సేకరించ బడినవి.

ఏదవ జాతీయ గిజాలాపనతో సభ ముగిసినది. అనంతరము ముఖ్యమంత్రులు జిల్లాపరిశ్రమిక ప్రదర్శనం సందర్శించారు.

నల్లగొండలో లిటిల్ ఫ్లవర్ విజ్ఞాన మందిర్

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి లిటిల్ ఫ్లవర్ విజ్ఞాన మందిర్ నూతన భవనమును ప్రారంభించి వారు. ఈ సందర్భములో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఒక సుందరమయిన విద్యాలయమును నల్లగొండ పౌరులు కలిగియుండుట సంతోషకరమయిన విషయమనియు, తాను ఆ భవనమును ప్రారంభించుట తన అదృష్టమని అన్నారు- ప్రయివేటు విద్యాసంస్థలలోయున్న విద్యార్థాయి, ఎంతధనము వ్యయంచేసినా ప్రభుత్వ విద్యాలయములో లేకపోవుట చాలా గమనించానని, అయితే దీనిబాధ్యులు ఆయా సంస్థలకు చెందిన అధ్యాపకులేనని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అధ్యాపకులు ఉన్నత విద్యార్థాయిని సాధించుటలో విఫలంగుతున్నారని అన్నారు- యిటువంటి పరిస్థితిలో ప్రయివేటు సంస్థలు చేయుచున్న కృషిని కూడ అభినందించినారు. ఉన్నత పాఠశాలకు పరిపోవు భవనమును నిర్మించుటలో సంస్థ నిర్వాహకులేగాక నల్లగొండ పురప్రముఖులుచూపిన ఉత్సాహానికి తన శాంతో సంతోషం కలిగించినదన్నారు.

ఈ సందర్భములో ముఖ్యమంత్రి విద్యార్థుల నుద్దేశిస్తూ క్రమశిక్షణ అలవరుచుకొనవలెనని ఏమతమయినను ఏజాతి అయినను లేదభావములు లేక ఐకమత్యముగామండుట ఎంతైనా శ్రేయస్కరమని అన్నారు.

లఘుపరిశ్రమల మంత్రి డా॥లక్ష్మీ నరస్యయ్య ఉపన్యసిస్తూ క్రమశిక్షణ విద్యార్థిదశలో అలవరుచుకొనవలసిన ముఖ్యమైన పాఠాలలో ఒకటి అని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, విద్యాలయాలు ఉన్నతమైన విద్యార్థాయిని సాధించాలని అన్నారు.

తరువాత ముఖ్యమంత్రి విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టినారు. సాంస్కృతిక కార్యక్రమముతో సభ ముగిసినది.

ఈనెలకినపహుజూరాబాద్ తాలూకాలోని లేకపోలు కాంగ్రెసు కమిటీ తరపున ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఒక స్వాగతపత్రము సమర్పించబడినది.

చౌటుప్పల్

కుటుంబనియంత్రణ శిక్షణ శిబిరం

చౌటుప్పలలో యిటీవల 8 రోజుల పాటు నిర్వహించబడ్డ కుటుంబ నియంత్రణ శిబిరానికి స్థానిక పంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ అనంతరెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో 60 మంది స్త్రీ పురుషులకు శిక్షణ యివ్వబడినది.

కుటుంబ నియంత్రణ స్థానిక ఆరోగ్య సమస్యలకు సంబంధించిన ఎగ్జిబిషన్ కూడ యీ సందర్భములో నిర్వహించబడినది.

యు-పి విధాన సభలో ప్రతిపక్షం వాకౌట్

లక్నో, ఏప్రిల్ 4

ఉత్తర ప్రదేశ్ విధాన సభలో కమ్యూనిస్టు సభ్యులకోసమో మొత్తం ప్రతిపక్షమంతా నిన్న వాకౌటు జరిపింది.

గోండాజిల్లా తులసీపూర్ రైల్వే స్టేషన్‌లో జనసంఘ శాసన సభ్యుడు శ్రీ బలదేవసింగ్ ను అరెస్టుచేసి లేడులకు లేడిలుచేసి పోలీసులు నిర్బంధములో అగౌరవముగా చూస్తున్నారని విధానసభలో లేవదీసిన వాయిదాతీర్మానానికి డిప్యూటీ స్పీకర్ ఆమోదము తెలుపనందున ఈ వాకౌటు జరిగింది.

దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు 26 వ వర్ధంతి ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో ఏప్రిల్ 5 వ తేదీ శుక్రవారం సాయంకాలం 5 గంటలకు జరుగును. సభకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహింతురు.

శ్రీ మూగల రామచంద్రారెడ్డి (రెవిన్యూ మంత్రి), శ్రీమతి రాణీ కుముదినీదేవి (మేయర్ హైదరాబాదు) శ్రీ కాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ, న్యాయమూర్తి, శ్రీ ఈశ్వర వెంకటేశం, శ్రీ దీపాల పిచ్చయ్య శాస్త్రి, శ్రీ తెన్నేటివిశ్వనాథం ప్రసంగిస్తారు.

హరిజనులపై 700 మంది గ్రామస్తుల దాడి

గుడిసెలు నిప్పంటించగా ఆర్గురి మృతి, పోలీసు కాల్పుల్లో ఒకని మృతి

షోలాపూర్, ఏప్రిల్ 4

నిన్న మైసూరు రాష్ట్రములోని బిజాపూర్ కు 20 మైళ్ళ దూరాన గల నిరోని గ్రామంలో 700 మంది ప్రజలు హరిజనులపై దాడి చేసి వారి గుడిసెలకు నిప్పంటించగా అప్రమాదములో ఒక హరిజన స్త్రీతో సహా మరి ఇద్దరు హరిజనులు మంటల్లో కాలి చనిపోయారు. వీరుకాక అగ్ని ప్రమాదము వల్ల అయిన లొట్టలకు గురై 6 గురు చనిపోయారు.

పోలీసులు ఈ సంఘటన జరిగినవెంటనే చిచ్చు మూకల్ని చెదరగొట్టడానికి కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక గ్రామస్తుడు మరణించాడు, మరో యిద్దరు గాయపడ్డారు.

హరిజనులకు-గ్రామస్తులకు మధ్య బహుకాలముగా శత్రుత్వాలు నడుస్తున్నాయట. తత్ఫలితముగా యీసంఘటన జరిగిందని తెలుస్తున్నది. పోలీసు బిస్టుడు గ్రామంలో గస్తీ ఉన్నారు.

గొప్ప హక్కులు

గవర్నమెంట్ ప్రెస్ ఎదుట అక్బర్ బాగ్, మలక్ పేట్ వద్ద కొత్తగా చేయబడిన యిల్లు నెం॥ 54 దీనిలో నల్ల, లయిటు, 16-2 పాకాదరాళ్లు వున్నది. తేది 7 వ ఏప్రిల్ 1963 ఆదివారము గం॥ 9 లకు ఉదయం హక్కులు కాగలదు.

(ఖరీదు యివ్వగలము)

గవూర్ అండ్ సన్స్
గవర్నమెంటు అక్షనీర్స్
ఫతేదర్వాజా.
ఫోన్: 41142.

బ్రిటిష్ ఐడ్డెలులో పన్నుల తగ్గింపు

లండన్, ఏప్రిల్ 4

బ్రిటిష్ ప్రజలకు మొత్తంమీద 370 మిలియన్ స్టెర్లింగులు మేరకు పన్నుల భారాన్ని తగ్గిస్తూ బ్రిటిష్ ఆర్థికమంత్రి రెజినాల్డ్ మాడ్లింగ్ నేడు కామన్స్ సభలో కొత్త బడ్జెటును ప్రవేశపెట్టగా హర్షధ్వానాలు మిన్నుముట్టాయి.

జ్ఞాపకార్థం



మనగంపేట శంకరయ్యగారు అని పిలువబడే డా॥ రామకోటి శంకరశాస్త్రిగారు 15-4-1962 న స్వర్గస్థులైనారు. వీరు మరణించి సంవత్సరమయినప్పటికి ఇంకా మమ్ములను అపార దుఃఖసాగరమున ముంచియున్నారు. నిన్న నే వీరి సంవత్సరీకం జరుపబడినది.

కుటుంబ సభ్యులచే ప్రచురించనైనది.

సెంట్రల్ రైల్వే నోటీసు

పేరమ్ మరియు శాందూర్ స్టేషన్‌ల వద్ద 1963 ఏప్రిల్ 1 వ తేదీ నుండి 81 డౌన్/82 అప్ బొంబాయి నికింజాబాద్ ఎక్స్‌ప్రెస్ రైళ్లుఆగుచున్నవి. అందువల్ల 81 డౌన్/82 అప్. 829 డౌన్ పూనా నికింజాబాద్ ప్యాసింజరు, 486 అప్ నికింజాబాద్ పుర్లి విశాఖపట్నం ప్యాసింజరు 820 అప్ ఘాజీపేట హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్ మరియు 482 అప్ పటేల్ ట్రయిన్లు 1963 ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలులోనికి వచ్చిన టైమ్‌టేబిల్ లో చూపబడిన సమయముల ప్రకారం కాక పరిరంపబడిన వేళ్లలలో నడువగలవు. పోతేళ్ల పరిరంపబడిన వేళ్లల ఆయాస్టేషన్‌ల వద్ద గ్రహింపవచ్చును.

టెండర్ నోటీసు

రెండు మాసములలోపు రు: 6,500/- ఖరీదుకు "స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్" కొలతకు 14'×28' గది నిర్మాణమునకు రిజిష్టరయిన కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండరు 15-4-1963 సా॥ 2-30 గం॥ లోపు అందజేయవలెను. టెండరుతోటి కోరబడిన డిపాజిట్ వైకం రు. 200/- దిగువ పంతకం చేసినవారికి నగదు లేక డ్రాఫ్టుద్వారా చెల్లించవలెను. టెండరు షెడ్యూళ్ళు మరియు ప్రతిపాదించబడిన ప్లానులను డెడ్‌స్టాక్ & స్టేషనరీశాఖ అవరణ స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ నుండి పెట్టుకు రు. 5/- చెల్లించి పొందవచ్చును

(సం) చీఫ్ అకౌంటెంట్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

ప్రధాన కార్యాలయం, గన్‌ఫౌండ్రి.

తేది: 8-4-1963.

నేడు మధ్యాహ్నం 12-30కు విడుదల

మీ పూర్తికుటుంబానికి వినోదాన్ని చేకూర్చు చిత్రం
గొప్ప సాహసకృత్యాలు, ఆహ్లాదకర పన్నివేళాలు కలవు.
ఇంపైన సంగీతం, ఆనందాన్నిచ్చే డ్యాన్సులు, అద్భుతమైన ట్రిక్ సీనులు

పీపుల్స్ పిక్చర్స్:

సఖీరాబిన్

దర్శకత్వం: బి. జె. పాటిల్ సంగీతం: రాబిన్ బెనర్జి నిర్మాణం: ధన్‌పత్ రాయ్

తా: రంజన్, మలిని, బిహారి, హాబిల్, రామ్‌రసిల, నిలోఫర్.



అలంకార్ సికింద్రాబాద్ నేడు, రేపు, ఆదివారం ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

స్టేట్ పయాహుల్, హైదరాబాద్ నేడు, రేపు, ఆదివారం ప్రతిరోజు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

జీయా మల్లేపల్లి నేడు, రేపు, ఆదివారం ప్రతిరోజు 4 ఆటలు: 3-30, [illegible], 9-30.

లిబర్టీ- (పైలు) మహావీర్- (పర్వని) హౌస్ ఫుల్స్ విడుదల.